RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను


జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 61 మంగళవారం 14 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## ఊపందుకున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక



- తొలిరోజు నామినేషన్లు వేసిన 10 మంది అభ్యర్థులు
- నామినేషన్ల ప్రక్రియకు దూరంగా ఉన్న ప్రధాన పార్టీలు
- ఆసక్తికరంగా ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులెవరూ మొదటి రోజు తమ నామినేషన్లను సమర్పించకపోవడం గమనార్హం

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ఉత్సాహంగా మొదలైంది. తొలి రోజే పది మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అయితే, ఆసక్తికరంగా ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులెవరూ మొదటి రోజు తమ నామినేషన్లను సమర్పించకపోవడం గమనార్హం.తొలిరోజు బరిలోకి దిగిన 10 మందిలో ఇద్దరు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల

- మిగతా 2 లో

## సంక్షేమ హాస్టళ్లపై
# సీఎం రేవంత్ కీలక సూచనలు

- సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చ
- సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు
- విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి
- విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు



సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చ. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్కు టెక్నాలజీని

- మిగతా 2 లో

## తానేమిటో అందరికీ తెలుసన్న మంత్రి పొంగులేటి



- కొండా సురేఖ ఫిర్యాదు చేయడంపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- తనపై ఫిర్యాదు చేయడానికి అసలు ఏముందని ప్రశ్న
- సహచర మంత్రులు ఫిర్యాదు చేశారనంటే నమ్మబుద్ధి కావడం లేదని వ్యాఖ్య

మంత్రి కొండా సురేఖతో విభేదాలపై మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. మేడారం జాతర కాంట్రాక్టు పనులను పొంగులేటి తన సొంత కంపెనీకి ఇచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని కొండా దంపతులు ఆరోపించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పొంగులేటి స్పందిస్తూ వివరణ ఇచ్చారు.తన గురించి అందరికీ తెలుసని ఆయన అన్నారు. తాను రూ. 70 కోట్ల కాంట్రాక్టు కోసం

- మిగతా 2 లో

## విశాఖలో గూగుల్ ఏఐ హబ్



- ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం
- విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు రంగం సిద్ధం
- సుమారు రూ.87,250 కోట్లతో
- భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- విశాఖను ఏఐ సిటీగా మార్చడమే ప్రధాన లక్ష్యం
- లక్షల సంఖ్యలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పన
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం

## 'డీజీపీని తొలగించకపోతే
# 5లక్షల ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామా'

- ఆందోళనకారుల అల్టిమేటం
- హరియాణా డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను 48 గంటల్లోగా పదవినుంచి తొలగించాలని ఆందోళనకారుల డిమాండ్
- హరియాణా సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్
- హరియాణా, చండీగఢ్ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 5లక్షల వాల్మీకి సమాజానికి చెందిన ఉద్యోగులు రాజీనామా చేస్తామని హెచ్చరిక



హరియాణా సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను 48 గంటల్లోగా పదవి నుంచి తొలగించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. తమ డిమాండ్‌ను నెరవేర్చకపోతే హరియాణా, చండీగఢ్ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 5లక్షల వాల్మీకి సమాజానికి చెందిన ఉద్యోగులు రాజీనామా చేస్తారని హెచ్చరించారు. పూరన్ కుమార్ బలవన్మరణంపై ప్రభుత్వం

- మిగతా 2 లో

## ఏపీ సమాచార శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్



- విజయవాడ ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లోని ఐ అండ్ పీఆర్ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన విశ్వనాథన్
- ఇటీవల కాలం వరకు కమిషనర్ గా ఉన్న హిమాన్షు శుక్లా నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బదిలీ
- ఆ తర్వాత ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించిన ప్రఖర్ జైన్



## విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు


- జాతీయ, అంతర్జాతీయ నేతలకు లోకేశ్ ఆహ్వానం
- నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- విజయవంతం చేసేందుకు ఇప్పటికే రంగంలోకి దిగిన మంత్రి లోకేశ్
- జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు, నేతలకు ఆహ్వానాలు
- ముఖ్య అతిథిగా ప్రధాని మోదీని ఆహ్వానించాలని నిర్ణయం
- పెట్టుబడుల ఆకర్షణ, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంపే లక్ష్యమన్న సీఎం
- సదస్సుకు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యే అవకాశం

ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేసేందుకు మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించారు. పలు దేశాల్లో పర్యటించి జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలకు, కీలక నేతలకు ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపుతూ సదస్సు విజయానికి మార్గం సుగమం చేస్తున్నారు.ఈ సదస్సు

- మిగతా 2 లో

## అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని
# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- అమరావతిలో తొలి అడుగు
- రాజధాని అమరావతిలో సీఆర్డీఏ నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 4.32 ఎకరాల్లో 3,07,326 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏడు ఫ్లోర్లలో (జీ౦7) సీఆర్‌డీఏ భవనానం
- భూసమీకరణ ద్వారా రైతులు చేసిన త్యాగం ప్రపంచంలోనే చరిత్రాత్మకమని ప్రశంస
- గత ఐదేళ్లలో రైతులు పడిన కష్టాలు, అవమానాలు చూశానన్న సీఎం
- హైదరాబాద్ తరహాలో అమరావతిని స్వయం సమృద్ధి నగరంగా తీర్చిదిద్దుతామని హామీ
- రైతులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, అందుకు ప్రభుత్వం సహకరిస్తుందని పిలుపు
- ఇది ఆరంభం మాత్రమేనని, త్వరలోనే ప్రభుత్వ, ప్రైవేటు భవనాల నిర్మాణం ఊపందుకుంటుందని వెల్లడి



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఐదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నూతన అధ్యాయం ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు రాజధాని ప్రాంతంలో నిర్మించిన సీఆర్డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) కార్యాలయ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ భవనం ప్రారంభం కేవలం ఆరంభం మాత్రమేనని, అమరావతి అభివృద్ధి ప్రస్థానం ఇప్పుడే మొదలైందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతులను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేనని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**గత ఐదేళ్ల కష్టాలను గుర్తుచేసుకున్న సీఎం**

గత ఐదేళ్లలో రాజధాని రైతులు, ముఖ్యంగా మహిళలు పడిన కష్టాలను, అవమానాలను తాను కళ్లారా చూశానని చంద్రబాబు అన్నారు. రాజధానిని ఎడారిగా, స్మశానంగా అభివర్ణించి అవహేళన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రోడ్లపైకి వచ్చి పోరాడుతున్న సమయంలో, తాను కూడా 'జోలె పట్టి' వారికి అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ ఉద్యమ ఫలితమే మళ్లీ ఇక్కడ సమావేశం కావడానికి కారణమని అన్నారు. "మీ కష్టాలు, మీ త్యాగాలు నేను చూశాను. ఆ త్యాగాల ఫలితాలను మీరు మళ్లీ అనుభవించడానికి నేను అన్ని విధాలా సహకరిస్తాను" అని రైతులకు భరోసా ఇచ్చారు.

- మిగతా 2 లో

# సంపాదకీయం

## ట్రంప్‌కు - నోబెల్!



ప్రకటించటానికి ముందే రివాజుకు భిన్నంగా అందరి నోళ్లలోనూ నానిన నోబెల్ శాంతి పురస్కారం ఈ ఏడాది వెనిజులా విపక్ష నాయకురాలు మరియా కొరీనా మచాడోకుదక్కింది. ఆ దేశంలో ప్రజా స్వామిక హక్కుల కోసమూ... నిరంకు శత్వం నుంచి ప్రజాస్వా మ్యానికి న్యాయమైన, శాంతియుతమైన పరివర్తన సాధించేందుకూ ఆమె చేస్తున్న పోరాటానికి గుర్తింపుగా దీన్ని అందిస్తున్నట్టు నార్వే నోబెల్ కమిటీ తెలియజేసింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ పురస్కారంపై బాగా ఆశలు పెట్టుకున్నారు గనుక సహజంగానే ఈ నిర్ణయాన్ని వైట్ హౌస్ తప్పుబట్టింది. శాంతికన్నా రాజకీయాలకే కమిటీ ప్రాధాన్యమిచ్చిందని విమర్శించింది. కమిటీపై ఈ మాదిరి విమర్శలు గతంలో చాలా వచ్చాయి. మేధావులూ, సామాజిక అధ్యయనకారులూ ఆ పని చేసేవారు. అమెరికా, పాశ్చాత్య దేశాలు ప్రాధాన్యతా అంశంగా భావించే వైపు ప్రపంచ ప్రజల చూపు మర ల్చటం కోసం నోబెల్ కమిటీ ప్రయత్నిస్తున్నదని విమర్శించేవారు. ఇప్పటికే ట్రంప్ వెనిజులాను అష్టదిగ్బంధం చేశారు. గత నెల మొదట్లో వెనిజులా స్పీడ్ బోట్లు రెండింటిపై అమెరికా సైన్యం విరుచుకు పడటంతో 17 మంది మరణించారు.ఇంతవరకూ అవి మాదక ద్రవ్యాలున్న బోట్లని చెప్పే ఆధారాలేమీ అమెరికా ప్రకటించలేదు. ఇది కేవలం మొదటి దశ అని, రెండో దశ వెనిజులా గడ్డపై ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. అది సైనిక జోక్యం కావొచ్చన్న అంచనాలున్నాయి. అమెరికా ఆర్థిక ఆంక్షలతో ఆ దేశం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. వీటన్నిటిపైనా మచాడో స్పందనేమిటో తెలియదు. నిజానికి ఈ ఏడాది సూడాన్‌లో అత్యవసర సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ, ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ, డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ సంస్థ ఈ రేసులో ఉంటా యని పలువురు అనుకున్నారు. యుద్ధాన్ని వ్యతిరేకించటమో, కాల్పుల విరమణ సాధించటమో పురస్కారానికి అర్హత సాధించిపెడుతుందని ట్రంప్ అనుకున్నందుకు ఆయన్ను నిందించి ప్రయోజనం లేదు. అందుకు నోబెల్ కమిటీ బాధ్యత కూడా ఉంది. గతంలో కమిటీ ఇచ్చిన కొన్ని పురస్కారాలు గమనిస్తే ఈ సంగతి బోధపడుతుంది. 2009లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామాకు ఈ పురస్కారం ప్రకటించే నాటికి ఆయన అధికారంలోకొచ్చి తొమ్మిది నెలలైంది. 'విశ్వ మానవాళి ఆకాంక్షల పరిరక్షణలో అమెరికా నిర్ణయాత్మక పాత్రను ఈ పురస్కారం ధ్రువీకరిస్తున్నద'ని ఒబామా ఘనంగా చెప్పుకొన్నారు. కానీ ఆ బహుమతి తనకెందుకిచ్చారో ఇప్పటికీ తెలియటం లేదని 2016లో ఆయన నిజాయతీగా ఒప్పుకొన్నారు. బుష్ మొదలెట్టిన యుద్ధాలను ఆయన మరింత ముందుకు తీసుకుపోయారు. ఒబామా ఏలుబడిలో లిబియా, సిరియా, సోమాలియా, అఫ్గాన్‌లలో అమెరికా సైన్యం దాడుల్లో వేలాదిమంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లో నోబెల్ ఎంపిక కమిటీ కార్యదర్శిగా వ్యవహరించిన గీర్‌లెండ్‌స్టెడ్ అది ఘోర తప్పిదమని 2015లో అంగీకరించారు. వాస్తవానికి 1973లో నాటి అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్‌కు శాంతి బహుమతి ప్రకటించినప్పుడు ప్రపంచం నివ్వెరపోయింది. 1971లో బొలీవియా, 1973లో చిలీ దేశాల్లో సైనిక తిరుగు బాట్లకు పథక రచన చేయటం, బంగ్లాదేశ్‌లో పాక్ సైన్యం సాగించిన నరమేధానికిఅండదండలీయటం, అనేక చోట్ల నియంతృత్వ ప్రభుత్వాలకు చేయూతనందించటం వగైరాల్లో ఆయన పాత్ర అత్యంత దారుణమైనది. నిరాయుధీకరణకూ, అంతర్జాతీయ సౌభ్రాతృత్వానికీ చిత్తశుద్ధితో పనిచేసేవారికి మొదట్లో ఆ బహుమతి ఇచ్చేవారు. అటుతర్వాత ఇతరేతర ప్రయోజనాలూ, ఉద్దేశాలూ వచ్చిచేరాయి. వర్తమానంలో ఆయుధాలు పోగేసుకోవటం, బెదిరించటం, క్షిపణులూ, బాంబులతో విధ్వంసం సృష్టించటం ఘనకార్యాలుగా చలామణీ అవుతున్నాయి.అలాంటి అధినేతలు దృఢమైన నాయకులుగా నీరాజనాలందుకుంటున్నారు. ఆ దృక్ప థాన్ని మార్చి శాంతి అంటే యుద్ధం లేకపోవటం మాత్రమే కాదనీ, సమాజంలో సమానత్వ సాధనకు కృషి చేయటం, ప్రపంచ శాంతికి దోహదపడటం అని అందరూ గుర్తించేందుకు నోబెల్ కమిటీ తన వంతు ప్రయత్నించిన దాఖలా లేదు. మరి ఈ పురస్కారాల పరమార్థం ఏమిటో ఆ కమిటీయే ఆత్మవిమర్శ చేసుకోవాలి.

## అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి** - **హైదరాబాద్ మోడల్‌తో అమరావతి నిర్మాణం**

హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు కూడా తన విజన్‌ను చాలామంది ఎగతాళి చేశారని, కానీ అదే నగరం నేడు తెలంగాణకు 70% ఆదాయాన్ని అందిస్తోందని చంద్రబాబు గుర్తుచేశారు. "హైటెక్ సిటీ వద్ద ఎకరం లక్ష రూపాయలు పలికిన భూమి, ఈరోజు రాయిదుర్గ్‌లో రూ. 177 కోట్లకు చేరింది. అదే అనుభవంతో, ప్రభుత్వ ధనం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా, ఇక్కడి భూముల విలువను పెంచి, సెల్ఫ్-మానిటైజేషన్ పద్ధతిలో అమరావతిని నిర్మిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే ల్యాండ్ పూలింగ్ విజయవంతమైన ఏకైక చరిత్ర అమరావతి అని కొనియాడారు.

**ప్రపంచస్థాయి నగరంగా అమరావతి**



అమరావతికి ఉన్న భౌగోళిక అనుకూలతలను చంద్రబాబు వివరించారు. ఒకవైపు కృష్ణా నది (బ్లూ), మరోవైపు పచ్చని భూములు (గ్రీన్), ఆధునిక గ్రీన్ టెక్నాలజీ కలయికతో అమరావతి ప్రపంచంలోనే ఓ అద్భుత నగరంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. వరద నీరు, మురుగు నీరు, కేబుల్స్ వంటి అన్నింటికీ ప్రత్యేకంగా 'సర్వీస్ డక్ట్‌లు' ఏర్పాటు చేస్తున్నామని, ఇలాంటి అత్యాధునిక మౌలిక వసతులు దేశంలో ఏ నగరానికీ లేవని పేర్కొన్నారు.రైతులు కేవలం రైతులుగానే మిగిలిపోకుండా, పారిశ్రామికవేత్తలుగా (ఆంట్రప్రెన్యూర్లుగా) ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక సాధారణ కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన స్ఫూర్తిని ఉదాహరణగా చూపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉందని, ప్రధాని మోదీ 2047 నాటి వికసిత భారత్ లక్ష్యానికి ఏపీ ఇంజన్‌గా మారుతుందని అన్నారు. ఈ భవనం ప్రారంభంతో రాజ ధాని నిర్మాణ యాత్ర పునఃప్రారంభమైందని, త్వరలోనే రైతులతో మరోసారి సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్న బాబు,ఇతర ఉన్నతాధికారులు,పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## ఏపీ సమాచార శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్



**మొదటిపేజీ తరువాయి** - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ నూతన కమిషనర్‌గా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఉదయం విజయవాడ ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లోని శాఖ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.ఇంతకు ముందు ఈ పదవిలో ఉన్న హిమాన్షు శుక్లాను ప్రభుత్వం శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ఆ స్థానంలో తాత్కాలికంగా ప్రఖర్ జైన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ప్రభుత్వం విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న కె.ఎస్. విశ్వనాథన్‌ను ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన విశ్వనాథన్ గతంలో అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్‌గా, నరసాపురం సబ్ కలెక్టర్‌గా, అలాగే ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్‌గా సేవలందించారు. ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన శాఖ కార్యకలాపాలు, విధుల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది నూతన కమిషనర్‌ను అభినందించారు.

## 'డీజీపీని తొలగించకపోతే 5లక్షల ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామా'

**మొదటిపేజీ తరువాయి** - చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 31 మంది సభ్యులతో కూడిన కమిటీ మహా పంచాయతీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ మేరకు చండీగఢ్ సెక్టార్ 20లోని గురు రవిదాస్ గురుద్వారాలో జరిగిన మహా పంచాయతీలోని సభ్యులు ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు తన భర్త బలవన్మరణానికి కారణం రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ సింగ్ కపూర్, రోహతక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాలే కారణమని ఆరోపిస్తూ పూరన్ కుమార్ భార్య ఐఏఎస్ అధికారి అమ్నీత్ కుమార్ కేసు నమోదు చేటశారు. దీంతో ఈ కేసులో రోహతక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఆయన బలవన్మరణానికి ఉన్నతాధికారుల వేధింపులే కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీకి అమ్నీత్ ఇప్పటికే లేఖ రాశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ, దోషులు ఏ స్థాయివారైనా వదిలిపెట్టేది లేదని స్పష్టంచేశారు.



**ఆయన మరణం తీవ్రమైన దుఃఖాన్ని కలిగించింది!**

ఇదిలా ఉండగా అమ్నీత్ నివాసానికి పలువురు రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు వెళ్లి ఆమెకు ధైర్యం చెప్పారు. పూరన్ కుమార్ భార్య అమ్నీత్ చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమెకు ఓ లేఖ రాశారు. "సామాజిక అసమానతలు, వివక్షను ఎదుర్కొంటూ పూరన్ కుమార్ ప్రాణాలు తీసుకోవడం తీవ్రమైన దుఃఖాన్ని కలిగించింది. ప్రజల బాధలను తీర్చాల్సిన అధికారులను రక్షించలేకపోవడం సిగ్గుచేటు" అని లేఖలో పేర్కొన్నారు. మరోవైపు పూరన్ కుమార్ కుటుంబాన్ని హరియాణా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ ఘోష్ కలిసి సానుభూతి తెలిపారు. 2001 బ్యాచ్ హరియాణా క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ (52) అక్టోబర్ 7న చండీగఢ్‌లో తన నివాసంలో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన భార్య అమ్నీత్ పి కుమార్ ఐఏఎస్ అధికారిణి. ఆ సమయంలో ఆమె విదేశీ పర్యటనలో ఉన్నారు. సీఎంతో కలిసి అధికార పర్యటనలో భాగంగా జపాన్ వెళ్లారు. 2001 ఐపీఎస్ బ్యాచ్ హరియాణా క్యాడర్‌కు చెందిన 52 ఏళ్ల పూరన్ కుమార్ స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇటీవల ఆయన అధికారుల హక్కుల గురించి మాట్లాడటం చర్చనీయాంశమైంది. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆయనను పోలీస్ ట్రైనింగ్ కళాశాల ఐజీగా బదిలీ చేశారు.

## విశాఖలో గూగుల్ ఏఐ హబ్

**మొదటిపేజీ తరువాయి** - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల భవిష్యత్తును మార్చే దిశగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. టెక్నాలజీ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.87,250 కోట్లు) భారీ పెట్టుబడితో 'గూగుల్ ఏఐ హబ్' ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో ఒకటిగా నిలవబోతున్న ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించి మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ ప్రతినిధుల మధ్య కీలక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరగనుంది. ఈ ఒప్పందంతో విశాఖపట్నం దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు నగరంగా రూపాంతరం చెందనుంది.ఢిల్లీలోని మాన్‌సింగ్ హోటల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఈ ఒప్పందంపై సంతకాలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఈ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత ఆవిష్కరణలలో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.గత ఏడాది అక్టోబర్ 31న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టుకు బీజం పడింది. శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలలో ఏపీలో ప్రపంచస్థాయి ఏఐ ఎకోసిస్టమ్ ఏర్పాటుపై ప్రతిపాదన చేశారు. ఆ తర్వాత పలు దఫాలుగా జరిగిన చర్చలు ఫలించి, ఈ భారీ ప్రాజెక్టు కార్యరూపం దాల్చింది. ఈ ఒప్పందంలో భాగంగా విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌ను గూగుల్ నిర్మించనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. అత్యాధునిక ఏఐ మౌలిక సదుపాయాలు, భారీ ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట ఏర్పాటు చేసి విశాఖను దేశ ఏఐ రాజధానిగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం.రాష్ట్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది. 2028-2032 మధ్య కాలంలో ఏటా సగటున రూ.10,518 కోట్లను రాష్ట్ర జీఎస్‌డీపీకి చేర్చనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. అంతేకాకుండా, గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా ఏటా రూ.9,553 కోట్ల అదనపు ఆదా యం సమకూరనుంది. మొత్తం ఐదేళ్లలో దాదాపు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకుంటుందని భావిస్తున్నారు.ఈ ప్రాజెక్టుకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టు బడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం లభించింది. ప్రాజెక్టును వేగంగా పట్టాలెక్కించేందుకు సింగిల్ విండో క్లియరెన్స్, పునరుత్పాదక ఇంధన వనరులు, ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ చారిత్రాత్మక పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్, కృత్రిమ మేధస్సు ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు మార్గం సుగమం అవుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు

**మొదటిపేజీ తరువాయి** - సన్నాహకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అమరావతి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా జరగనున్న ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావాలని, సరికొత్త ఆలోచనలకు ఇది వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీంతో పాటు వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల సీఈవోలను కూడా సదస్సుకు పిలవాలని సీఎం అధికారులను ఆదేశించారు.'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్' అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సులో మొత్తం 13 సెషన్లు నిర్వహించనున్నారు. ఇందులో రక్షణ, ఏరోస్పేస్, హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్ వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతాయి. జీ20 దేశాలతో పాటు యూరప్, ఆసియా, మధ్యప్రాచ్యం నుంచి దాదాపు 40 దేశాల ప్రతినిధులు, 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మందికి పైగా దేశ, విదేశీ సీఈవోలు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని ఈ అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించాలని చంద్రబాబు సూచించారు. గతంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో కూడా విశాఖలోనే సీఐఐ సదస్సులు జరిగాయి. ఇప్పుడు నాలుగోసారి కూడా విశాఖే ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చందర్జిత్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ కీలక సూచనలు

**మొదటిపేజీ తరువాయి** - ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి..ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాగా.. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఊపందుకున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**మొదటిపేజీ తరువాయి** - నుంచి ఉండగా, మిగిలినవారు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. తెలంగాణ పునర్నిర్మాణ సమితి తరఫున పూస శ్రీనివాస్, నవతరం పార్టీ అభ్యర్థిగా అర్వపల్లి శ్రీనివాసరావు తమ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఇక స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్రశేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిసిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం చిన్న పార్టీలు, స్వతంత్రుల హడావుడితో మొదలైన నామినేషన్ల ప్రక్రియ, రానున్న రోజుల్లో మరింత వేడెక్కనుంది.

## తానేమిటో అందరికీ తెలుసన్న మంత్రి పొంగులేటి

**మొదటిపేజీ తరువాయి** - ఆరాటపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. తనపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మశక్యంగా లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయడానికి అసలు విషయమేముందని ప్రశ్నించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలు ఇద్దరూ సమ్మక్క, సారక్కల్లా పనిచేస్తున్నారని ప్రశంసించారు.మేడారం అభివృద్ధి అంశంపై మాట్లాడుతూ, మేడారం అభివృద్ధికి రూ. 212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని అన్నారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటామని అన్నారు. ఎంత ఖర్చైనా మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.

## నాలుగు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల నగారా.. షెడ్యూల్ విడుదల

**రాజస్థాన్, పంజాబ్, ఒడిశా, జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు**

**నవంబర్ 11న పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు**

**ఎమ్మెల్యేల మృతి, అనర్హతతో ఖాళీ అయిన స్థానాలు**

**వివరాలతో నోటిఫికేషన్ విడుదల చేసిన భారత ఎన్నికల సంఘం**




దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికల నగారా మోగింది. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సోమవారం ఈ మేరకు నోటిఫికేషన్లను విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు స్పష్టం చేసింది.వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్, పంజాబ్, ఒడిశా రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి, జమ్మూకశ్మీర్‌లో రెండు స్థానాలకు ఈ ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లోని అంటా (193) నియోజకవర్గ ఎమ్మెల్యే కన్వర్ లాల్ మీనాపై 20 ఏళ్ల నాటి క్రిమినల్ కేసులో కోర్టు తీర్పు కారణంగా అనర్హత వేటు పడింది. ఈ ఏడాది మే 23న స్పీకర్ వాసుదేవ్ దేవనాని ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. ఇక్కడ అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది.ఇక, ఒడిశాలోని నువాపడ (71) బీజేడీ ఎమ్మెల్యే రాజేంద్ర ధొలాకియా, పంజాబ్‌లోని తర్న్ తారన్ (21) ఆప్ ఎమ్మెల్యే కశ్మీర్ సింగ్ సోహల్ మరణించడంతో ఆ స్థానాలకు ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. రాజేంద్ర ధొలాకియా సెప్టెంబర్ 8న చెన్నైలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ రెండు రాష్ట్రాల్లో నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 20, 21 తేదీల్లో మొదలవుతుంది.వీటితో పాటు జమ్మూకశ్మీర్‌లోని నాగ్రోటా (77), బుద్గాం (27) అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీఐ ప్రకటించింది. అన్ని నియోజకవర్గాల్లోనూ నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలను అక్టోబర్ చివరి వారం నాటికి పూర్తి చేసి, నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈసీఐ ప్రకటనతో ఈ ఐదు నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది.


## మద్యం పాలసీపై మాట్లాడే అర్హత జగన్ కు లేదు

**రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు**

**గత ప్రభుత్వ హయాంలో డిస్టిలరీలన్నీ జగన్ గుప్పిట్లోనే ఉన్నాయన్న నిమ్మల**

**జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో 27 మంది మృతిని ప్రస్తావించిన మంత్రి**

**నకిలీ మద్యం తయారీదారులను అరెస్ట్ చేసింది తామేనని వ్యాఖ్య**



రాష్ట్రంలో మద్యం విధానంపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీ అధినేత జగన్ కు ఉందా? అని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు సూటిగా ప్రశ్నించారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని మద్యం డిస్టిలరీ ఫ్యాక్టరీలన్నింటినీ తన నియంత్రణలోకి తీసుకున్నారని నిమ్మల తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మారని ఆయన దుయ్యబట్టారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం కారణంగా 27 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కొల్లగొట్టడమే కాకుండా, వారి జేబులను కూడా ఖాళీ చేశారని, చివరికి లిక్కర్‌పై కూడా రుణాలు తెచ్చారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేళ్లూనుకున్న నకిలీ మద్యం దందాను వెలికితీసి, సంబంధిత వ్యక్తులను అరెస్టు చేసింది తమ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. "జగన్ ప్రభుత్వంలో నకిలీ మద్యం తయారు చేసిన ఒక్కరినైనా అరెస్ట్ చేశారా?" అని ఆయన నిలదీశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎవరైనా నకిలీ మద్యం తయారు చేయాలంటే భయపడేలా కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించారు.ఈ వ్యవహారంలో పాత నేరస్థులు కండువాలు మార్చుకుని వచ్చినా ఉపేక్షించేది లేదని, వారిపై కూడా కఠినంగా వ్యవహరించామని మంత్రి స్పష్టం చేశారు. నకిలీ, కల్తీ మద్యానికి పూర్తిగా అడ్డుకట్ట వేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' అనే ప్రత్యేక మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

## వైద్యాధికారి రవి.



**డోర్నకల్,తెలంగాణ సేన ప్రతినిధి :-** వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రవి సూచించారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అబ్బాయిపాలెం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ.. సిబ్బంది సమయ పాలనా పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు,అదేవిదంగా దోమల నిర్మూలన మరియు సీజనల్ వ్యాధుల పై తగిన సూచనలు, సలహాలను ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మరియు మురుగు కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా మురుగు కాలువల్లో మురుగునీరు ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయ్యాలన్నారు, దోమల వల్ల మలేరియా,చికెన్ గునియా, డెంగ్యూ, పైలేరియా, వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ కోసం సర్వే నిర్వహించి ఆంటీ లారెల్ నీటి తొట్లలో మరియు టైర్లు. కూలర్లు,ప్లాస్టిక్ కంటెయినర్ల లో నీరు నిల్వ ఉండకుండా చేయాలన్నారు.ప్రతి ఒక్కరు సీజనల్ రోగాలపై అప్రమత్తంగా ఉండి,రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.అదేవిదంగా బిపి,షుగర్ వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల పరీక్షించి ఆన్లైన్ చేసి మందులు పంపిణి చేయాలన్నారు.ఈ కార్యక్రమం సూపెర్వైసోర్ మాధవి,తరణి,విజయ,ఆశ జ్యోతి పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ బరిలో వినయ్ విప్లవ్..

## -విద్యార్థి నాయకుడిగా పోటికి సిద్ధం..



**తెలంగాణ సేన న్యూస్ /హైదరాబాద్, అక్టోబర్ 13:** జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బైఎలక్షన్ వేడుకలు ఊపందుకుంటున్న నేపథ్యంలో, ఈసారి విద్యార్థి రాజకీయ పార్టీ నుండి యువ నాయకుడు వినయ్ విప్లవ్ పోటీ చేస్తారన్న విషయం అధికారికంగా.ప్రకటించబడింది.వినయ్ విప్లవ్ దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన జాతీయ యూత్ పార్లమెంట్ అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరంగా పోరాటం చేస్తూ, యువతకు ప్రాతినిధ్యం వహించే నాయకుడిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు."ఇప్పటి వరకు రాజకీయాల్లో పెద్దలే ఆధిపత్యం చలాయించగా, ఇప్పుడు యువత కూడా అసెంబ్లీలో అడుగుపెట్టాలి. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, ఎదురించేందుకు, ప్రజల గొంతుకగా మాట్లాడేందుకు నాకు ఈ ఎన్నిక ఒక గొప్ప అవకాశం. జూబ్లిహిల్స్ ప్రజలు నిజమైన సేవకుడి అవసరాన్ని గుర్తించి, నా వంటి విద్యార్థి నాయకుడిని గెలిపించాలని ఆశిస్తున్నాను,"

# శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకలు



**గజ్వేల్** పట్టణంలోని పాండవుల చెరువు కట్ట పైన గల శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలను నిర్వాహకులు సోమవారం ఘనంగా చేపట్టారు ప్రధాన అర్చకులు విట్టల సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను చేపట్టారు మూల విరాట్ ప్రతిమను పూలతో అందంగా అలంకరించారు ఆలయావరణంలో వేద పండితులు హోమ కార్యక్రమం చేశారు ఉదయం నుండి ఆలయంలో సుప్రభాత సేవ గణపతి పూజ తదితర విశేష పూజలను చేశారు అలాగే పంచామృత అభిషేకంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు తీర్థ ప్రసాద వితరణ అనంతరం ఆలయ నిర్వాహకులు అన్నప్రసాదం అందజేశారు

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలికను(పాప) పరామర్శించిన కుంజా సూర్య- కూసుమంజ



**కొత్తగూడ & గంగారం తెలంగాణ సేన :** హనుమకొండ లోని గ్రావిడ్ హెూమ్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్య వివరాలను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన కుంజా కుసుమాంజలి సూర్య కొత్తగూడ, గంగారం కు చెందిన బాలిక యొక్క ఆర్థిక పరిస్థితిని వైద్యులకు తెలిపారు.అదేవిధంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా నిలిచారు.

# పిల్లలలో నాయకత్వ లక్షణాల పెంపుపై మూడు రోజుల శిబిరం



**తార్నాక, అక్టోబర్ 13 :** అప్సా, ఇంద్రధనస్సు బాలల సంఘం ఆధ్వర్యంలో బాల బాలికల్లో నాయకత్వ లక్షణాల పెంపు, ఇంద్రధనస్సు సంఘాలను బలోపేతం అనే అంశంపై మూడు రోజులపాటు శిక్షణ శిబిరం నిర్వహించారు. తార్నాకలోని మర్రి కృష్ణ రెడ్డి హాల్లో జరిగిన ఈ శిబిరంలో నగరంలోని 15 బస్తీలలో ఉన్న బాలల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. తమ బస్తీలలో ఎదుర్కొంటున్న సమస్యలను పోస్టర్ల ద్వారా వివరించారు. సోమవారం జరిగిన ముగింపు సభకు హాజరైన అతిథుల సమక్షంలో పిల్లలు ధైర్యంగా తమ సమస్యలను వివరించారు. లాలాగూడ పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ రామేశ్వర్ రెడ్డి, యూనిసెఫ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ మేనేజర్ డేవిడ్ రాజ్, ఆర్ డబ్ల్యు ఎ సభ్యుడు ఖైదీల్, పీస్ కమిటీ సభ్యురాలు శ్రీలత, మర్రి కృష్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ కృష్ణా రెడ్డి, కన్సర్న్ ఫర్ వర్కింగ్ చిల్డ్రన్ సభ్యులు శ్రీనివాస్, సురేష్ ఈ శిబిరానికి అతిథులుగా హాజరయ్యారు. పిల్లలు తమ సమస్యలను నిర్భయంగా, స్వేచ్ఛగా చెప్పడం ఎంతో అభినందనీయమని వారు అన్నారు. ఈ శిబిరంలో అప్సా ప్రోగ్రాం మేనేజర్ ఎం. బస్వరాజు, కోఆర్డినేటర్లు జి మంజుల, బి.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ అర్చకుల వైదిక బృందం టియుడబ్ల్యుజె (ఐజెయు) కార్యవర్గానికి ఘన సన్మానం






**తెలంగాణ సేన అక్టోబర్ 13 ( బాసర ప్రతినిధి) :నిర్మల్ జిల్లా :-**బాసర నూతనంగా బాసర మండల టియుడబ్ల్యుజె (ఐజెయు) కార్యవర్గానికి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులు వైదిక బృందం ఘన సన్మానించారు అనంతరం. మరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారి పాదాల వద్ద పూజలు నిర్వహించారు. ఆలయ ఏఈఓ సుదర్శన్ గౌడ్, ప్రధాన అర్చకులు సంజీవ్ మహారాజ్, వేద పండితులు నవీన్ శర్మ ఉన్నారు. అనంతరం రవీంద్ర పూర్ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వర్తించి పదోన్నతి పొంది బాసరలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న మమ్మయి శ్రీనివాస్ ను బాసర టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతన కార్యవర్గం తరపున సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. టియుడబ్ల్యుజె (ఐజెయు) నూతన కార్యవర్గం తరపున బాసరలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు నోటు పుస్తకాలను అందజేయడం జరిగింది.

# ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ చేయాలి

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబుబాబాద్ జిల్లా అక్టోబర్ 13 :** ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ తనిఖీ చేయాలని, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో ఈరోజు, రేపు, ఎల్లుండి, మూడు రోజులు ప్రత్యేక అధికారులు తనిఖీ నిర్వహించి, పరిసరాలను పరిశీలించి, పిల్లలతో కలిసి భోజనం చేసి, వసతి గృహాలలో ప్రస్తుత పరిస్థితులను గమనించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వారి పర్యటన కార్యక్రమంలో పక్కాగా వసతి గృహాల నిర్వహణ తనిఖీలు చేసి నివేదికను సమర్పించాలని అన్నారు. విద్యార్థిని ,విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనలో అందించి ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు, షెడ్యూలు ప్రకారం నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించే ఈ విధంగా వసతి గృహాల ప్రిన్సిపల్లను, వార్డెన్లు, టీచర్లను ఆదేశించాలని ఆయన సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులలో మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన ఎస్. నారాయణ ఎడ్జెర్ల గ్రామంలోని మండల ప్రజపరిషత్ ప్రాథమికోన్నత పాటశాలలో వివిధ పనులకు సంబందించిన పనులకు గాను ఎటువంటి మినహాయింపు లేకుండా బిల్లులను ఇప్పించగలరని కోరారు. బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా అడ్మిషన్ పొందిన జిల్లాకు చెందిన విద్యార్థుల తల్లి తండ్రులు తమ పిల్లలు ఈ స్కీం ద్వారా అడ్మిషన్ పొంది వివిధ ప్రైవేట్ పాటశాలల్లో చదువుతున్నారని అట్టి మా పిల్లల యొక్క ఫీజులు ప్రభుత్వం ద్వారా సకాలంలో చెల్లింపు జరగకపోవడం వలన విద్యార్థులను ప్రైవేటు పాటశాలల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఉన్నతాదికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాపరిధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గత 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్స్ 2021-2022 సంవత్సరము తర్వాత అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి జీతభత్యాలు లేవని తమ యొక్క జీతభత్యాలు ఇప్పించగలరని కోరారు. నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన ఆమంచి లక్ష్మి తనకు ఇందిరమ్మ కమిటీ తీర్మానం ద్వారా ఇందిరమ్మ ఇంటికి ఎంపిక అయ్యాయని దయతో అధికారులు ఇందిరమ్మ ఇంటికి సంబందించిన ఉత్తర్వులను ఇప్పించగలరని కోరారు. వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న (46) దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగానికి పంపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, వెల్ఫేర్ అధికారిని సబిత, ఎస్సీ, బిసి వెల్ఫేర్ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, లిడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాఘవరెడ్డి, వినోద్, జిల్లాలోని మున్సిపల్ కార్యాలయల మేనేజర్లు, డిప్యూటీ తహసిల్దార్లు, అన్ని విభాగాల సిబ్బంది ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నర్సంపేటలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన



**తెలంగాణసేన :** నర్సంపేట పట్టణంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంఘాల జేఏసీ నాయకులు, కుల సంఘాల సభ్యులతో కలిసి అమరవీరుల జంక్షన్ వద్ద రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీ వ్యతిరేక అగ్ర కులాల చెందిన దుండగులు బీసీల హక్కులను కాలరాసే విధంగా హైకోర్టులో పిటిషన్ వేసి స్టే వచ్చేలా చేసినటువంటి అహంకార అగ్రకులాల నాయకుల వెకిలి చేష్టలను చూసి సమసమాజం సిగ్గుతో తలవంచుకునేలా ఉందని విమర్శించారు. ఒకవైపు ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలవుతున్నా అగ్రవర్ణాలు కేవలం ఆరు శాతం కూడా లేని వారికి ఈడబ్ల్యుఎస్ ద్వారా 10 శాతం రిజర్వేషన్లను దొడ్డి దారిలో కట్టబెట్టడం ఎంత వరకు సమంజసం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. బీసీ లు 63 శాతం ఉన్నా కేవలం 42 శాతానికి కూడా అంగీకరించి బీసీలు ఒక తాటి మీదికి వచ్చి తమకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు వస్తున్నాయని సంతోషపడే లోపే ఈ అగ్ర కులాల దుర్మార్గులు కుటిల బుద్ధితో బీసీ రిజర్వేషన్లను కాలరాసే విధంగా సుప్రీం కోర్టు మరియు హైకోర్టులో పిటిషన్లు వేసి మమ్మల్ని అన్యాయం చేస్తున్న వారికి త్వరలోనే తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైనదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు బీసీల ఓట్లు అగ్రవర్ణ నాయకులకు వేయకుండా వాళ్ల డిపాజిట్లను గల్లంతు చేయడమే కాకుండా అగ్ర కులాల నాయకులను గల్లంతు చేసే వరకు నిద్ర పోయేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే 42 శాతం బీసీల రిజర్వేషన్లు సాధించుకునే వరకు ప్రతి ఒక్కరూ బీసీ సంఘాల జేఏసీ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, కొల్లూరి లక్ష్మినారాయణ, చిలువేరు కొమ్మాలు, రుద్రారపు పైడి, మహాదేవుని జగదీష్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఐలోని శ్రీనివాస్, గాండ్ల సురేందర్ గొలనకొండ రవీందర్, గాండ్లోజు సురేందర్, శేర్ల శ్రీనివాస్, లక్కుర్తి రమేష్ లతో పాటు కుల సంఘాలు పాల్గొన్నాయి.

# ఉజ్వల యోజనను సద్వినియోగం చేసుకోండి



**ముధోల్:13అక్టోబర్(తెలంగాణసేన న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉజ్వల యోజన పథకానికి ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. దీనికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ సైజ్ రెండు ఫోటోలతో దరఖాస్తు చేసుకున్నట్లయితే ఉజ్వల యోజన పథకం కింద సిలిండర్ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరవేసేందుకు దేశ ప్రధానమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. మరిన్ని వివరాలకు 9666607567 సంప్రదించాలన్నారు..

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

## ముధోల్ తహసిల్దార్




**ముధోల్:అక్టోబర్13 (తెలంగాణ సేన న్యూస్).:** ముధోల్:మండల కేంద్రమైన తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ముధోల్ తహసిల్దార్ శ్రీలత అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను రాతపూర్వకంగా ఇచ్చినట్లయితే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివకుమార్, ఈవో అన్వర్అలీ, ఏపీఎం గురుచరణ్ తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శబరిమలై పాదయాత్రగా అయ్యప్ప స్వాములు



**ముధోల్:13అక్టోబర్(తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్ :మండల కేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు కేరళలోని ప్రసిద్ధిగాంచిన అయ్యప్ప స్వామి ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. దీంతో అయ్యప్ప స్వాములు దీక్షలను స్వీకరించి భక్తిశ్రద్ధలతో 41 రోజులపాటు నియమ నిబంధనలతో పూజలను చేసి అయ్యప్ప పై నమ్మకంతో పాదయాత్రను చేస్తారు. మండల కేంద్రమైన ముధోల్ కు చెందిన నాయకులు ధర్మపురి సుదర్శన్, తాటివార్ రమేష్, మోహన్ యాదవ్, జీవన్ బత్తినోళ్ళ సాయి పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప స్వాములకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దర్శనానికి స్వాములు సుమారు 2వేల కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేయడంతో స్వాములను సాగనంపారు.

# ఆర్జీయూకేటీలో రోడ్డు భద్రతపై కార్యక్రమం

**తెలంగాణ సేన అక్టోబర్ 13 ( బాసర ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా :-ఆర్జియుకేటి బాసరా, సర్వేజనా ఫౌండేషన్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు ' రోడ్డు భద్రత - పౌరుల విధి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకురాలు శాంతి జగదీశ్వరి మాట్లాడుతూ, జీవితం ఎంతో విలువైందని, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని, కార్లు నడిపే వాళ్ళు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో బండికి సంబంధించిన అన్ని పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని, మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నడపరాదని తెలిపారు. ట్రిపుల్ డ్రైవింగ్ చేయొద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు సరిగా పాటిస్తే వారి కుటుంబానికి వారు ఆసరాగా ఉండొచ్చని వారి జీవితాలకు ఒక భరోసా ఉంటుందని ఆవిడన్నారు. విద్యార్థి విద్యార్థుల చేత రోడ్డు భద్రతను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, ఇంజనీరింగ్ మూడో సంవత్సరం విద్యార్థులు, ల్యాబ్ స్టాఫ్ బలరాం మొదలైన వారు పాల్గొన్నారు.

# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

## భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లను ఆలయ ఈవో తో కలసి పరిశీలించిన ప్రభుత్వ విప్

**వేములవాడ, అక్టోబర్ 13 (తెలంగాణ సేన) :** రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.. సోమవారం భీమేశ్వర ఆలయంలో తుది దశకు చేరిన ఏర్పాట్లను ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ రాజన్న ఆలయం అభివృద్ధి విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో భక్తులకు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ భక్తుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల దృష్ట్య 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు సాగుతున్నయని తెలిపారు. విస్తరణ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అతి ప్రాచీనమైన అత్యంత విశిష్టత కలిగిన భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాలు ఆర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. రాజన్న ఆలయం బంద్ అనేది ఆ వాస్తవమని ప్రతినిత్యం రాజన్నాలయంలో స్వామివారికి నిత్య పూజలు ఏకాంతంగా జరుగుతాయన్నారు.రాజన్న ఆలయంలో పనులు జరిగే క్రమంలో భీమేశ్వరాలయంలో ప్రత్యేకంగా దర్శనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తాం అన్నారు..వారి వెంట ఈవో రమాదేవి ఈఈ రాజేష్ డిఈ రఘునందన్ ఏ ఈ ఓ బ్రాహ్మణ గారి శ్రీనివాస్, ఉమేష్ శర్మ ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ తదితరులు ఉన్నారు..

# ఘనంగా ప్రపంచ పాస్టర్ల దినోత్సవం





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 13ం:** ప్రపంచ పాస్టర్ల దినోత్సవం సందర్భముగా సోమవారం రోజున హుజురాబాద్ లోని అగాపే ప్రార్థన మందిరంలో హాజరైన సేవకులందరునీ నియోజకవర్గ ప్రెసిడెంట్ పాస్టర్ నాగిశెట్టి డానియల్, డోర్కా రాణి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కమిటీ నాయకులు, నియోజకవర్గ కమిటీ నాయకులు పాల్గొనగా అందరికీ శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సెక్రటరీ టి ఎలీషా, డేవిడ్ రాజ్, పి ఆర్ నెల్సన్, ప్రేమ్ కుమార్, అశోక్, జోసెఫ్, సారంగపాణి, కిరణ్, అజయ్, సంసోన్, దానియేలు, ఆంధ్రయ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ప్రణవ్ ఆర్థిక చేయుత



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 13:** పట్టణంలోని ఒక పేద ముస్లిం కుటుంబానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సోమవారం ఆర్థిక సాయం అందించారు.19వ వార్డుకు చెందిన అమీరున్ మనవరాలు వివాహానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తిరుపతి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మనవరాలు వివాహానికి సాయపడడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సొల్లు బాబు,19 వార్డు అధ్యక్షురాలు సొల్లు సునీత,గోస్కుల రాజ్ కుమార్,గాలిబ్ నరేష్,ఎండి ఇమ్రాన్ లతో పాటు అమీరున్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో రాజన్నను దూరం చేస్తారా...

**కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా?**

**ఆలయ అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కానేకాదు.**

**రాజన్న అభిషేక ప్రియుడు కాబట్టి ప్రత్యేక సమయం కేటాయించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించాలి**





**వేములవాడ, అక్టోబర్ 13 (తెలంగాణ సేన) :** ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గారి ఆదేశాలతో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దక్షిణ కాశీ గా పేరొందిన వేములవాడ రాజరాజేశ్వరస్వామి కోట్లాది ప్రజల ఇలవేల్పు. కష్టాలను, బాధలను మొరపెట్టుకుంటే కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మన రాజన్న దైవం. కోడె మొక్కులకు పరవశించే పార్వతీ పరమేశ్వరులు కొలువైన పుణ్యక్షేత్రం. దూరభారాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణసహా యావత్ దేశం నలుమూలల నుండి నుంచి నిత్యం 50 వేల మంది భక్తులు దర్శించుకునే పుణ్యధామం వేములవాడ. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పర్యాటక ప్రదేశాల్లో ఎక్కువ మంది భక్తులు సందర్శించే దివ్యధామం మన వేములవాడ. ప్రత్యేక పర్యాటక కేంద్రంగా గుర్తింపును కైవసం చేసుకున్న ప్రాంతం మన రాజన్న క్షేత్రం. ఇంతటి మహిమాన్విత క్షేత్రాన్ని అభివృద్ధి పనుల పేరుతో భక్తులకు దూరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడమంటే తమ బాధలను దేవదేవుడికి చెప్పుకునే అవకాశాన్ని దూరం చేయడం కాదా? రాజన్నను దర్శించుకుందామని వస్తే భీమన్న వద్దకు వెళ్లాలని చెప్పడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కాదా? రాష్ట్ర ప్రభుత్వ చర్యలవల్ల రాజన్నను మాకు దూరం చేశారనే ఆవేదనతో భక్తలంతా రగిలిపోతున్నారు. దర్శన భాగ్యం లేకుండే చేస్తే ఆలయ శక్తి తగ్గుతుందనే ఆందోళనతో తల్లడిల్లుతున్నరు.

భారతీయ జనతా పార్టీ రాజన్న ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కానేకాదు. భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకుని రాజన్న దర్శన భాగ్యం కల్పిస్తూనే అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే బీజేపీ డిమాండ్. అవసరమైతే రాజన్న క్షేత్రంలోనే ఆగమశాస్త్రం ప్రకారం శాస్త్రోక్తంగా బాలాలయాన్ని ప్రాణప్రతిష్ట చేసి భక్తులకు దర్శనం కల్పించాలి. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని దుష్ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. హిందూ దేవాలయాల పునర్ నిర్మాణ చరిత్రను పరిశీలిస్తే .... దేశంలో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలను అద్భుతంగా పునర్నిర్మించారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ఆలయాన్ని కూడా అభివృద్ధి పేరుతో భక్తులను దూరం చేసిన దాఖాలల్లేవు.

వారణాసిలోని అత్యంత పురాతన కాశీ విశ్వనాథ్ ఆలయాన్ని అక్కడి ప్రభుత్వం 2019లో పునర్నిర్మాణ పనులను ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేసింది. వందల కోట్లు ఖర్చు పెట్టి అత్యద్భుతంగా అలయ రూపు రేఖలను మార్చింది. ఒకవైపు దర్శన భాగ్యమిస్తూనే ఇంకోవైపు అభివృద్ధి పనులన పూర్తి చేసింది. ఆలయాలకున్న ప్రాధాన్యతని తగ్గించకుండానే ఆధునీకరణ అనే దైవ కార్యాన్ని పూర్తి చేశారు. 2013లో వర్షాలు, వరదలవల్ల సంభవించిన విపత్తు అనంతరం ఉత్తరాఖండ్ లోని ప్రసిద్ధమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని వందల కోట్లు వెచ్చించి పునరుద్దరణ పనులు చేపట్టారు. యాత్రా సీజన్ నాటికి యధావిధిగా భక్తులకు దర్శనం, సేవలు కల్పించారు. అయోధ్య రామ మందిర నిర్మాణం సమయంలోనూ ఒకవైపు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తూనే మరోవైపు అత్యద్భుతంగా శ్రీ రామ జన్మభూమి మందిరాన్ని నిర్మించిన చరిత్ర మన కళ్లముందే కన్పిస్తోంది. శబరిమల యాత్రా సీజన్ లో కోట్లాది మంది భక్తులు అయ్యప్ప మాలాధారణతో అయ్యప్పను దర్శించుకుంటారు. అక్కడ కూడా 2019లో పునర్నిర్మాణ పనులు చేపట్టారు. కానీ యాత్రా సీజన్ లో ఎన్నడూ భక్తుల దర్శనానికి ఆటంకం కలిగించలేదు. మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయంతోపాటు కాణీపాకం ఆలయ పునర్నిర్మాణ పనుల సమయంలోనూ భక్తులకు దర్శనం కల్పించకుండా నిషేధించలేదు. స్వాతంత్ర్య సమయంలో అనేకసార్లు ధ్వంసమైన సోమనాథ్ ఆలయాన్ని సైతం అనేకసార్లు అభివృద్ధి చేసినా ఎన్నడూ మూసివేయలేదు. అంతెందుకు యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం మన కళ్లముందున్న ప్రత్యక్ష సాక్ష్యం. 2016 నుండి 2022 వరకు అంటే 6 ఏళ్లకుపైగా పునర్నిర్మాణ పనులు చేపట్టినా ఎన్నడూ యాదగిరి శ్రీ లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకోకుండా భక్తులకు దూరం చేయలేదు. గర్భాలయ అభివృద్ధి పనులు జరిగేటప్పుడు కూడా యాదాద్రి కొండపైనే బాలాలయాన్ని శాస్త్రోక్తంగా ప్రాణ ప్రతిష్ట చేసి భక్తుల దర్శనానికి ఇబ్బందుల్లేకుండా చేశారు.

## ఎక్కడా లేని వివక్ష ఎములాడలోనే ఎందుకు?

ఎక్కడా లేనివిధంగా ఒక్క వేములవాడ లోనే ఇలా ఎందుకు చేస్తున్నారు? భక్తులకు ఎములాడ రాజన్న ఆలయ దర్శన భాగ్యం లేకుండా ఎందుకు నిషేధం విధిస్తున్నారు? రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో కోట్లాది మంది భక్తులు తల్లడిల్లిపోతున్నారనే సోయి లేకుండా అధికారం ఉందని అడ్డగోలు నిర్ణయం తీసుకోవడం ఎంత వరకు సమంజసం? హిందువుల మనోభావాలంటే ప్రభుత్వానికి అంత లెక్కలేని తనమెందుకు? అంతా మీ ఇష్టమేనా..? కుట్ర పూరితమైన ఈ నిర్ణయం తో ఇక్కడి పుణ్యక్షేత్రం ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారా? మూలవిరాట్టును దర్శించుకునే అవకాశం లేకుండా భక్తులను నిషేధించడం హైందవ సమాజం విశ్వాసాలను దూరం చేయడం కాదా?

ప్రగాఢమైన విశ్వాసంతో వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కాదా? దీపావళి పండుగ తరువాత సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లాలనుకునే ప్రతి ఒక్కరూ తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుండి సైతం ఎములాడ రాజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని అమ్మవార్ల బాట పడుతారు. ఇలాంటి సంప్రదాయం.. సంస్కృతి, ఆనవాయితీలకు తిలోదకాలిచ్చే దుశ్చర్య కాదా?

అభివృద్ధి పేరుతో రాజన్నను దర్శించుకునే భాగ్యం భక్తులకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఖండిస్తోంది. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు, భక్తుల మనోభావాలను గౌరవించలేని వాళ్లు పాలకులుగా కొనసాగడం హిందూ సమాజ మనుగడకే పెను ప్రమాదం.

మళ్లీ చెబుతున్నాం. రాజన్న ఆలయ అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కానేకాదు. అన్ని ఆలయాల అభివృద్ధి సమయంలో ఏ విధానాలను, సాంప్రదాయాలను అనుసరించారో వాటినే ఇక్కడ కూడా అమలు చేయాలన్నదే భారతీయ జనతా పార్టీ అభిమతం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఒకవైపు అభివృద్ధి పనులు చేస్తూనే శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శన భాగ్యాన్ని కల్పించి భక్తుల మనోభావాలను గౌరవించాలి. లేనిపక్షంలో స్థల విశిష్టత, పురాణ ఇతిహాస చరిత్రను దృష్టిలో పెట్టుకొని కోట్లాది మంది భక్తుల మనోభావాలకు అనుగునంగా బీజేపీ ఉద్యమిస్తుంది. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. హిందూ సమాజమంతా ఒక్కతాటిపైకి వచ్చి బీజేపీ పోరాటాలకు మనస్ఫూర్తిగా మద్దతివ్వాలని వేడుకుంటున్నాం.

హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ చర్యను మీడియా, సోషల్ మీడియా ఖండించడంతోపాటు నిరసన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనాలని బీజేపీ పక్షాన పిలుపు ఇస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో రేనీ కింది అశోక్ బిల్లా కృష్ణ రేగుల శ్రీకాంత్ నామాల శేఖర్ మామిండ్ల లక్ష్మీరాజ్యం అన్నం నరసయ్య గుడిసె మనోజ్ తడక రాజు కోలా దన్ను తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం..!



*కనకాపూర్ గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు ఇంటి పక్కనుండే విద్యుత్ తీగలు ప్రాణాలను హరించే స్థితిలో.ఈ తీరుపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది*

*ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...*

**లోకేశ్వరం:అక్టోబర్ 13 (తెలంగాణ సేన న్యూస్).** కనకాపూర్ గ్రామంలో ఓ కాలనీలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు రైతుల ప్రాణాలను హరించే స్థితిలో ఉన్నాయి.ఈ తీరుపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై కాలనీ వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన ఇర్ల నడిపి భోజన,ఇర్ల పెద్ద భోజన్న, ట్రాక్టర్ తో ఇంటికి దాన్యం సోయలు,తేవాలంటే వాహనదారులు రావడం లేదు విద్యుత్ తీగలు మరి కిందికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని వాపోతున్నారు.స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండడం,పాత స్తంభాలు శిథిలావస్థకు చేరడం విరిగి ఇంటిపై పడుతుందేమో అని ఎప్పుడెప్పుడు కూలిపోతుందో అని అన్న భయం ఆ ఇంటి వాసులు కాలనీవాసులు సరి చేయకపోతే ప్రమాదం జరిగే దుస్థితి ఏర్పడిందని తెలిపారు. గాలులు వీస్తున్న సమయంలో తీగలు ఒకదానికొకటి తగలడంతో షార్ట్ సర్క్యూట్‌లు జరుగుతున్నాయని, కొన్నిసార్లు తీగలు తెగి నేలపై పడుతున్నాయని తెలిపారు. గతంలో ఇదే విద్యుత్ తీగల వల్ల రెండు మూడుసార్లు మంటలు చెదరయ్యాయి గుర్తుచేశారు.

**నాలుగు సంవత్సరాలుగా ఫిర్యాదు చేస్తున్నా స్పందన లేదు..**

కాలనీవాసులు ఈర్ల నడిపి భోజన్న మాట్లాడుతూ...గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నానని,కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.పాత స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని,తీగల ఎత్తును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా. మూగజీవాలు ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.గ్రామంలో ఇతర ప్రాంతాల్లో కూడా విద్యుత్ తీగలు అత్యంత తక్కువ ఎత్తులో వేలాడుతుండటంతో ఎత్తైన వాహనాలు, ట్రాక్టర్లు వెళ్లే సమయంలో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు చెప్పారు. గణపతులు దుర్గామాతలు తిరిగే ఆ వీధుల గుండా వెళ్లేటప్పుడు కూడా కొన్ని చోట్ల సురక్షితంగా లేవని, వెంటనే చర్యలు తీసుకోకపోతే తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు..

***చేరవాణిలో ఏ ఈ ఈ ని విచారణ కొరగా.. స్పందించలేదు.***

# నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభం - పలు జిల్లాల్లో అకాలవర్షాలు

**రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు**

**- పలు జిల్లాల్లో కురిసిన వానలు**

**- ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకోలు**



**కబురు న్యూస్ :** తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉదయం ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్ వరకు నైరుతి రుతుపవనాలు ఉపసంహరించుకున్నట్లు తెలిపింది. రాగల 24 గంటల్లో తెలంగాణలోని మరికొన్ని ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాల ఉపసంహరణకు అనుకూల వాతావరణం ఉందని వెల్లడించింది. కోస్తాంధ్ర తీర ప్రాంతంలో సగటు సముద్ర మట్టం నుంచి 0.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు తెలిపింది. రాష్ట్రంలో మూడు రోజుల పాటు 30 నుండి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇవాళ ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్‌తో పాటు కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి : ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచి ఏడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు అలుగులు పారుతున్నాయి. మహబూబాబాద్, కేసముద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులు, కల్లాలలోని ఆరబెట్టిన మొక్క జొన్న పంట తడిసి ముద్దైంది. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసి తీరా అమ్ముకునే సమయంలో మొక్క జొన్న పంట వర్షానికి తడిసిపోవడంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన మొక్కజొన్నలను వ్యాపారులు కొనుగోలు చేయకపోతే ఆర్థికంగా నష్టపోతామని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. తడిసిన మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభం - పలు జిల్లాల్లో అకాలవర్షాలు

పంట చేతికి వచ్చే దశలో వర్షం : కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో సోమవారం కురిసిన వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రైతులు వారి ధాన్యం కుప్పల వద్దకు పరుగులు తీశారు. నిన్నటి వరకు ఉష్ణోగ్రతలు పెరిగినా, ఇవాళ ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం వాతావరణం చల్లబడిపోయింది. హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, శంకరపట్నం, సైదాపూర్ మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఇల్లందకుంటలో భారీ వర్షపాతం నమోదైంది. పంట చేతికి వచ్చే దశలో వర్షం కురుస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

వాగులు, కుంటల్లోకి వర్షపు నీరు : యాదాద్రి భువనగిరి ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్టతో పాటు మండలంలో తుర్కపల్లి, బొమ్మలరామరం, మోటకొండూరు మండలంలోని గ్రామాల్లో సోమవారం నాడు ఉదయం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉక్కపోతగా ఉన్న వాతావరణం ఒక్క సారిగా చల్లబడింది. చల్లని గాలులతో కూడిన వర్షం పడింది. సుమారు రెండు గంటల పాటు యాదగిరిగుట్ట పట్టణంలో వర్షం కురిసింది. పట్టణంలో పలు చోట్ల వర్షం ధాటికి వరద నీరు వచ్చి చేరింది. మండల పరిధిలోని గ్రామాల్లో లోతట్టు ప్రాంతంలో వాగులు, కుంటల్లోకి వర్షపు నీరు చేరింది. ఆలేరు నియోజవర్గంలోని ఆలేరు, తుర్కపల్లి, రాజాపేట,మోటకొండూర్ మండలాల్లోని గ్రామాల్లో చిరుజల్లులు కురిశాయి.

ప్రభుత్వమే ఆదుకోవాలి : ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షం దంచికొట్టింది. వరి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. యూరియా కష్టాలు తట్టుకుని పండించిన పంట చేతికి వచ్చే సమయంలో నీటిపాలు కావడంతో రైతులు కన్నీటి పర్యంత మవుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మోహన్ రావ్ పాటిల్



**లోకేశ్వరం:అక్టోబర్ 13:తెలంగాణ సేన న్యూస్.** : లోకేశ్వరం :మండలంలోని హావర్గ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పాటు ఇతర కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ :అక్టోబర్ 13:తెలంగాణ సేన న్యూస్ :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యాసంస్థల్లో వంద శాతం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు అందరూ ప్రభుత్వ విద్యాసంస్థలను నిరంతరం తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఈ నెల 15 వ తేదీ నుంచి నవంబర్ 14 వ తేదీ వరకు పశువుల్లో ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నిర్మూలనకు గాను టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న వరద నష్ట నివారణ బకాయిలు చెల్లించేలా తహశీల్దార్లు చొరవ చూపాలని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బైఎలక్షన్ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ ఇంటింటి ప్రచారం.



**తెలంగాణ సేన న్యూస్ /హైదరాబాద్, అక్టోబర్ 13** జూబ్లీహిల్స్ నియోజకవర్గం : ఉపఎన్నిక (బైఎలక్షన్) ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గౌరవనీయులు కాంతి కిరణ్, యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని లక్ష్మీనరసింహ నగర్ బస్తీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంతి కిరణ్,ప్రజలకు బీజేపీ పాలనలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీజేపీ ప్రభుత్వమే దళితుల అభ్యున్నతికి కృషి చేస్తోందని, అందుకే పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగరాజు, ప్రేమ, పులి రామ్, జ్ఞానేశ్వర్, సతీష్, ప్రశాంత్, శాంతి కుమార్, ఈముల వెంకటేష్, స్వప్న, రాధిక, సాయికుమార్, పవన్, సత్యనారాయణ, ఉదయ్ కుమార్, గాంధీ కుమార్, ఎం. నరసింహాతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# మానవత్వం చాటుకున్న జిల్లా ఎస్పీ...

**ప్రమాదంలో గాయడపడిన వ్యక్తి ని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు**




**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 13 (తెలంగాణ సేన) :** సిరిసిల్ల పట్టణ పరిధిలోని బైపాస్ లో ప్రమాదం గాయాలతో పడి ఉన్న వ్యక్తిని అటు వైపు వెళ్తున్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అట్టి వ్యక్తిని గమనించి తన వాహనాన్ని అపి పైలెట్ వాహనంలో హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి సకాలంలో తరలించి వైద్యం అందేలా చర్యలు తీసుకొని మానవత్వం చాటుకున్నరు.


# రాజన్న ఆలయంపై రాజకీయం చేయవద్దు కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక



**వేములవాడ, అక్టోబర్ 13 (తెలంగాణ సేన) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయాన్ని రాజకీయ వేదికగా మార్చరాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో నిన్న బీజేపీ నాయకులు ఆలయం ముందు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తగలబెట్టడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా రాజన్న ఆలయ ముందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయడం తప్పు అంటూ ప్రశ్నించారు.అయితే అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో భక్తులకు దర్శనానికి అనుమతి ఇవ్వకపోవడాన్ని వారు సమర్థించకపోయినా, ఆలయ అభివృద్ధి మాత్రం నిలిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ పరిణామాల మధ్య, ఆలయ అభివృద్ధిపై రాజకీయ పార్టీల మధ్య వాగ్వాదం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థిని ఆత్మహత్యయత్నం






**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 13:-** (తెలంగాణ సేన) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మోడల్ స్కూల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఓ విద్యార్థిని ఆత్మహత్యయత్నం నికి పాల్పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల జనగాం గ్రామానికి చెందిన కొండూరు సాత్విక సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 9 వ తరగతి చదువుతూ అనుబంధంగా ఉన్న హాస్టల్లో ఉంటుంది. దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన సాత్విక పాఠశాల పున:ప్రారంభం అయ్యాక సోమవారం రోజు పాఠశాలకు మధ్యాహ్నం తల్లిదండ్రులతో కలిసి వచ్చింది. మధ్యాహ్నం తర్వాత 9వ తరగతి విద్యార్థులందరికీ డిజిటల్ క్లాస్ రూమ్లో బోధించేందుకు మొదటి అంతస్తులో ఉన్న తరగతి గది నుండి విద్యార్థులను పిలిపించారు. తన తోటి విద్యార్థుల వెంట వెళ్లకుండా సాత్విక ఒక్కతే తరగతి గదిలో ఉండి మొదటి అంతస్తు నుండి కిందకు దూకింది. దీంతో పాఠశాల సిబ్బంది గమనించి సాత్వికను హుటా హుటిన చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఆమె కాలు ఎముక విరగడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని సాయి సంజీవని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. హాస్టల్లో ఉండడం ఇష్టం లేక విద్యార్థిని ఈ చర్యకు పూనుకొని ఉంటుందని పాఠశాల సిబ్బంది అనుమానిస్తున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
మంగళవారం 14 - 10 - 2025

# వెలుగుల పండుగ వేళ విస్ఫోటనాలు

**బాణసంచా తయారీ కేంద్రాల్లో నిబంధనల ఉల్లంఘనలు**

**బాణసంచా తయారీ కేంద్రాల్లో నైపుణ్యంలేని కూలీలతో పనులు, పరిమితికి మించి మానవ వనరుల వినియోగం**

**లైసెన్స్, ఎన్ఓసీల జారీలో శాఖల మధ్య సమన్వయలోపం**



బంధుమిత్రులతో ఆనందంగా దీపావళి చేసుకునేందుకు అంతా సిద్ధమవుతున్న వేళలో రాష్ట్రంలో ప్రతీ సంవత్సరం ఏదో ఒక ప్రాంతంలోని బాణసంచా తయారీ కేంద్రాల్లో విస్ఫోటం జరిగి పదుల సంఖ్యలో కూలీలు ప్రాణాలు కోల్పోతున్న ఘటలు గుండెలు కలిచివేస్తున్నాయి. గతేడాది అక్టోబరులో తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెంలో ఓ కేంద్రం సమీపంలో పిడుగు పడి జరిగిన పేలుడు వల్ల ఏడుగురు మృత్యువాత పడగా, ఈ ఏడాది ఏప్రిల్‌లో అనకాపల్లిలో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. సెప్టెంబరు 30న కోనసీమ జిల్లా అయినవిల్లిలో ఇంటి మిద్దెపై నుంచి బాణసంచా దించే క్రమంలో పేలుడు జరగడంతో భార్యాభర్తలు మృతి చెందారు. తాజాగా అదే జిల్లాలోని రాయవరంలో జరిగిన ప్రమాదంలో పది మంది దుర్మరణం చెందారు. ఈ ప్రమాదాలు శాఖల మధ్య సమన్వయలోపాలను, నిబంధనల అమలులో వైఫల్యాలను స్పష్టం చేస్తున్నాయి. లోపాలపుట్టగా నిబంధనల అమలు : బాణసంచా తయారీ దుకాణాలకు అనుమతిచ్చేక్రమంలో రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖల మధ్య సమన్వయలోపం వెంటాడుతోంది. అగ్నిమాపక శాఖ ఏడాది పరిమితితో ఎన్ఓసీలు ఇస్తుంటే, రెవెన్యూ అధికారులు మూడు, అయిదేళ్లకు లైసెన్స్ ఇస్తున్నారు. ఏటా ఫైర్ ఎన్ఓసీ చేయాల్సి ఉన్నా లైసెన్స్ ఉందనే కారణంతో నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. అధికారులు సైతం అటువైపు చూడటం లేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 59 కేంద్రాలుంటే 10 కేంద్రాలకు ఎన్ఓసీ లేదని తాజా తనిఖీల్లో గుర్తించారు. ఈ వివరాల వెల్లడిలోనూ అనకాపల్లి జిల్లా అగ్నిమాపక అధికారులు మాయాజాలం చేస్తున్నారు. కోనసీమలో ఒక్క దుకాణానికే ఎన్ఓసీ ఉందని హోంమంత్రి అనితకు బుధవారం చెప్పిన అధికారులు, రెండ్రోజుల తరువాత 19 కేంద్రాలకు ఎన్ఓసీలు ఉన్నాయని ఉన్నతాధికారులకు నివేదించారు. లైసెన్స్ పొందిన తయారీ, నిల్వ కేంద్రాల వద్ద ఫైర్‌సేఫ్టీ పరికరాలున్నాయా లేదా? అని అగ్నిమాపక శాఖ పరిశీలిస్తుంది తప్ప, అనధికార కేంద్రాలపై వీరి జోక్యం ఉండదు. ఈ బాధ్యత రెవెన్యూ, పోలీస్ శాఖదే. ప్రతి తయారీ కేంద్రంలో 15 కిలోల ముడిసరుకుతోనే బాణసంచా తయారు చేయాలనే నిబంధన ఉన్నా ఎక్కడా అమలవ్వడం లేదు. వారి సంఖ్యతో మాయాజాలం : తయారీ కేంద్రంలో కేవలం 5 నుంచి 6 మంది కార్మికులు పని చేస్తున్నట్లు నిర్వాహకులు అనుమతులు పొందినట్లు చెబుతున్నా నిత్యం కనీసం 12 మంది సీజన్‌లో 40 మంది వరకు పనుల్లో ఉంటారు. ఈ కేంద్రాల్లో 10 మందికి మించి కూలీలున్నట్లు చూపితే, కార్మిక శాఖ పరిధిలోకి వెళ్తుంది. అప్పుడు కూలీలకు బీమా, ఈపీఎఫ్, ఈఎస్ఐ తదితర సదుపాయాలు కల్పించాల్సి వస్తుందన్న కారణంతో సంఖ్య తక్కువగా చూపుతున్నారు. రాయవరం బాణసంచా తయారీ కేంద్రానికి సంబంధించి సెప్టెంబరు 29న, అక్టోబరు 6న అగ్నిమాపక, పోలీసు శాఖ అధికారులు తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారే తప్ప, ఆ సమయంలో ఎంత మంది కూలీలున్నారనే విషయాలపై గోప్యత పాటిస్తున్నారు. తనకు ఇప్పటికీ తెలియదని, ఆ నివేదిక ఇవ్వలేదని అగ్నిమాపక శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి వెల్లడించారంటే ఆ శాఖలో సమన్వయం ఏ స్థాయిలో ఉందో తేటతెల్లమవుతోంది. రాష్ట్రంలో ఇదీ పరిస్థితి : రాష్ట్రంలో 112 తయారీ, 111 గిడ్డంగులు, 365 శాశ్వత దుకాణాలున్నాయి. వీటిలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే 69 తయారీ కేంద్రాలున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో తయారీ కేంద్రాలు లేవని అధికారులు చెబుతున్నా ఒడిశా సరిహద్దు నియోజకవర్గాల్లో, గోదావరి జిల్లాలో అనధికార తయారీ కేంద్రాలున్నాయి. ఇప్పటికైనా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అనుమతులు మంజూరు, తనిఖీలు చేసి లోపాలు గుర్తిస్తే, భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చేయవచ్చు. పరికరాలున్నా ప్రమాద నివారణ శూన్యమే : బాణసంచా తయారీ కేంద్రాల వద్ద నిబంధనల మేరకు ఫైర్ సేఫ్టీకి ఉపకరణాలున్నా పేలుడు జరిగినప్పుడు వీటి పాత్ర నామమాత్రంగానే ఉంటోంది. రాయవరంలో కేంద్రం చుట్టూ రక్షణపరమైన వ్యవస్థ పక్కాగా ఉన్నా ప్రమాద తీవ్రతను తగ్గించలేదు. పేలుడు సమయంలో 1,000 నుంచి 1500 డిగ్రీల సెల్సియస్‌తో క్షణాల వ్యవధిలో తీవ్రమైన ఒత్తిడితో అగ్ని కీలలు వస్తాయని, వాటిని ఆర్పే వ్యవస్థలు లేవని ఓ అధికారి తెలిపారు. తయారీ కేంద్రంలో ఫైర్ సేఫ్టీ పరికరాలున్నా వాటిని సరైన సమయంలో సమర్థంగా ఉపయోగించేందుకు నైపుణ్యం ఉన్న వ్యక్తులు లేకపోవడం మరో ప్రధాన లోపం. ప్రధానంగా నైపుణ్యంలేని కూలీల వినియోగం ప్రమాదాలకు కారణమవుతోంది. ఒక ప్రాంతంలో ఒకేరకమైన వస్తువులను నలుగురైదుగురు మాత్రమే తయారు చేయాలన్న నిబంధన ఉన్నా ఎవరూ అమలు చేయడం లేదు. గతేడాది ఉండ్రాజవరంలో ఒకే చోట దాదాపు 16 మంది కూలీలు పని చేస్తుండగా ప్రమాదం జరగడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. తయారీ కేంద్రం, ముడిసరకు నిల్వ ప్రాంతం, ఆరబెట్టే ప్రాంతం ఒక్కోదానికి కనీసం 45 మీటర్ల దూరం ఉండాలి. రాయవరంలో తయారీ కేంద్రం వద్ద దూరం నిబంధనల మేర ఉన్నా నిల్వ, విక్రయ కేంద్రాల మధ్య కేవలం 15 మీటర్లు మాత్రమే ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా తయారీలో వివిధ ముడిసరుకులతోపాటు గంధకం(సల్ఫర్), పొటాషియం నైట్రేట్ వినియోగిస్తారు. ఇవి దట్టించే సమయంలో వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉంటే ఆ మూలకాలు సాధారణ స్థితి కోల్పోయి నిప్పు వచ్చే అవకాశం ఉంది. కేవలం పొడి వాతావరణంలో ఉదయం 7.30 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు మాత్రమే చేయాల్సినప్పటికీ అందుకు భిన్నమైన పరిస్థితులు క్షేత్రస్థాయిలో ఉన్నాయి. బాంబులు కాల్చినప్పుడు అధిక శబ్దాలు రావాలని కొందరు నిబంధనలను అతిక్రమించి క్లోరైట్ వాడుతున్నారు. పెర్‌క్లోరైట్ మాత్రమే వినియోగించాలి. వీటిని గుర్తించే వ్యవస్థ అందుబాటులో లేకపోవడంతో ఎవరు ఏ మూలకాలు ఏ స్థాయిలో వినియోగిస్తున్నారో తెలియడం లేదు.

## సంగారెడ్డి జిల్లాలో విషాదం

**పోలియో చుక్కలు వేశాక పసికందు మృతి**

**పోలియో చుక్కలు వేసిన కొద్దిసేపటికే అస్వస్థత**

**చుక్కలు వికటించడం వల్లే మరణించాడని తల్లిదండ్రుల ఆరోపణ**

**ఆరోపణలను ఖండించిన వైద్యులు, స్థానిక ఎమ్మెల్యే**

**పాలు పొలమారడం వల్లే శిశువు చనిపోయాడని వివరణ**



సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పోలియో చుక్కలు వేసిన కొద్దిసేపటికే మూడు నెలల మగ శిశువు మృతి చెందడం కలకలం రేపింది. పోలియో చుక్కలు వికటించడం వల్లే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని తల్లిదండ్రులు ఆరోపిస్తుండగా, అది నిజం కాదని వైద్యులు, స్థానిక ఎమ్మెల్యే స్పష్టం చేస్తున్నారు. కంగ్టి మండలం భీంరా గ్రామానికి చెందిన సర్కున్‌దొడ్డి ఉమాకాంత్, స్వర్ణలత దంపతులకు ముగ్గురు కుమార్తెలు, మూడు నెలల కుమారుడు ఉన్నారు. ఆదివారం తల్లి స్వర్ణలత తన పిల్లలందరినీ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి పోలియో చుక్కలు వేయించారు. పోలియో డ్రాప్స్ వేసిన తర్వాత బాబు ఏడుస్తుండటంతో, స్వర్ణలత పాలు పట్టేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో పసికందు ప్రాణాలు విడిచాడు. పోలియో చుక్కల వల్లే తమ కుమారుడు మరణించాడని ఆరోపిస్తూ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పీహెచ్‌సీ వైద్యాధికారి నాగమణి స్పందిస్తూ "శిశువుకు వాడిన సీసా నుంచే మరో 17 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశాం. చిన్నారి ముగ్గురు అక్కలకు కూడా అవే చుక్కలు వేశాం. ఎవరికీ ఎలాంటి సమస్యా రాలేదు. అసలు కారణం పోస్టుమార్టం నివేదికలో తెలుస్తుంది" అని వివరించారు. ఈ విషయంపై నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కూడా స్పందించారు. శిశువు మృతికి పోలియో చుక్కలు గానీ, వైద్యుల నిర్లక్ష్యం గానీ కారణం కాదని ఆయన తెలిపారు. "వైద్యాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాను. పోలియో చుక్కలు వేసిన తర్వాత తల్లి పాలు పట్టడంతో బాబు వాంతి చేసుకున్నాడు. ఆ వాంతి గొంతులో అడ్డుపడటం (పొలమారడం) వల్లే దురదృష్టవశాత్తు మృతి చెందాడు" అని ఎమ్మెల్యే వివరణ ఇచ్చారు. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కడపలో ఒకే ఇంట్లో నాలుగు మరణాలు!

**కుటుంబ కలహాలతో కడపలో తీవ్ర విషాదం**

**ఏడాది కుమారుడితో కలిసి దంపతుల ఆత్మహత్య**

**గూడ్స్ రైలు కింద పడి ముగ్గురి దుర్మరణం**

**దిగులుతో ఇంట్లో నానమ్మ గుండెపోటుతో మృతి**

**ఒకే కుటుంబంలో నాలుగు మరణాలతో విషాదఛాయలు**



కుటుంబంలో చెలరేగిన గొడవలు పెను విషాదాన్ని మిగిల్చాయి. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఓ నిండు కుటుంబాన్ని బలితీసుకుంది. భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదం చివరకు ఏడాది పసికందు సహా ముగ్గురి ఆత్మహత్యకు, ఆ దిగులుతో ఇంట్లో ఉన్న నానమ్మ మరణానికి దారితీసింది. ఈ హృదయ విదారక ఘటన కడప నగరంలో తీవ్ర కలకలం రేపింది.

**అసలేం జరిగిందంటే..!**


కడప నగరం శంకరాపురానికి చెందిన శ్రీరాములు (35), శిరీష (30) దంపతులు. వీరికి ఏడాది వయసున్న రుత్విక్ అనే కుమారుడు ఉన్నాడు. వీరు శ్రీరాములు నానమ్మ అయిన సుబ్బమ్మతో కలిసి జీవిస్తున్నారు. అయితే, గత కొంతకాలంగా శ్రీరాములు, శిరీష మధ్య తరచూ గొడవలు జరుగు తున్నాయి. ఈ క్రమంలో సుబ్బమ్మ వారిద్దరినీ మందలించారు. నానమ్మ మందలించడంతో మనస్తాపానికి గురైన శ్రీరాములు, తన భార్య శిరీష, కుమారుడు రుత్విక్‌ను తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. మనవడు, మనవరాలు, మునిమనవడు కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన సుబ్బమ్మ, ఆ దిగులుతో గుండెపోటుకు గురై ఇంట్లోనే ప్రాణాలు విడిచారు. మరోవైపు, ఇంటి నుంచి వెళ్లిన శ్రీరాములు, శిరీష దంపతులు తమ కుమారుడితో కలిసి కడప రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అర్ధరాత్రి సుమారు 11 గంటల సమయంలో మూడో నంబర్ ట్రాక్‌పై వెళ్తున్న గూడ్స్ రైలు కిందపడి ముగ్గురూ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు. ఒకే కుటుంబంలో నలుగురు మరణించడంతో శంకరాపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అసలు భార్యాభర్తల మధ్య గొడవలకు కారణమేంటి ఆత్మహత్య చేసుకునేంత తీవ్రమైన పరిస్థితులు ఎందుకు తలెత్తాయనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

**తుదిశ్వాస విడిచిన లక్ష్మారెడ్డి**

**కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న లక్ష్మారెడ్డి**

**మధ్యాహ్నం 3 గంటలకు మహాప్రస్థానంలో అంత్యక్రియలు**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, చేవెళ్ల మాజీ శాసనసభ్యుడు కొండా లక్ష్మారెడ్డి ఈ ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని హైదర్‌గూడ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించడంతో ఈరోజు ఉదయం 5:30 గంటలకు తుదిశ్వాస విడిచినట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొండా లక్ష్మారెడ్డికి రాజకీయాల్లో గొప్ప నేపథ్యం ఉంది. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డికి స్వయానా మనవడు. తన తాత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాల్లోకి ప్రవేశించిన లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీలో పలు కీలక బాధ్యతలు చేపట్టారు. ఏపీసీసీ ప్రతినిధిగా, గ్రీవెన్స్ సెల్ చైర్మన్‌గా సేవలు అందించారు. అంతేకాకుండా, ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ క్రీడా మండలి చైర్మన్‌గా కూడా పనిచేశారు. 1999, 2014 ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి పోటీ చేశారు. రాజకీయాలతో పాటు జర్నలిజం రంగంపైనా కొండా లక్ష్మారెడ్డికి ఎంతో ఆసక్తి ఉండేది. ఈ మక్కువతోనే ఆయన 1980లో 'ఎన్ఎస్ఎస్' (%చీూ%) పేరుతో ఒక స్థానిక వార్తా సంస్థను ప్రారంభించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూడా ఆయన ఎంతో కృషి చేశారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌కు అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించి జర్నలిజం వర్గాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, జర్నలిస్టు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## వివేక్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కౌంటర్

**మంత్రి వివేక్ వ్యాఖ్యలపై అడ్లూరి లక్ష్మణ్ ఘాటు స్పందన**

**ముగిసిన వివాదాన్ని మళ్లీ ఎందుకు లేవదీస్తున్నారని ప్రశ్న**

**వివేక్ కుమారుడి గెలుపును గుర్తు చేసిన మంత్రి లక్ష్మణ్**



తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలు మరింత ముదురుతున్నాయి. తనపై కులం పేరుతో కుట్రలు జరుగుతున్నాయంటూ మంత్రి వివేక్ వెంకటస్వామి చేసిన ఆరోపణలపై మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. ముగిసిపోయిన వివాదాన్ని వివేక్ మళ్లీ ఎందుకు తెరపైకి తెస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ఈ వ్యవహారాన్ని ఇకపై పార్టీ అధిష్ఠానమే చూసుకుంటుందని స్పష్టం చేశారు. "వివేక్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఇకపై ఈ విషయంపై నేను మాట్లాడను. ఎవరు ఎవరిని అవమానిస్తున్నారో బహిరంగ చర్చకు నేను సిద్ధం" అని వివేక్‌కు సవాల్ విసిరారు. అంతేకాకుండా, "వివేక్ కుమారుడు వంశీకృష్ణను ఎంపీగా గెలిపించింది ఎవరో ఆయనకు కూడా తెలుసు" అని లక్ష్మణ్ గుర్తుచేశారు. కొన్ని రోజుల క్రితం మంత్రి వివేక్ వెంకటస్వామి సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తనను కులం ఆధారంగా లక్ష్యంగా చేసుకుని, మంత్రి లక్ష్మణ్‌ను రెచ్చగొట్టి తనపై విమర్శలు చేయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి వెంకటస్వామి, లక్ష్మణ్‌ను రాజకీయంగా ఎంతగానో ప్రోత్సహించారని, ఆ విషయాన్ని ఆయన మరిచిపోయారని వివేక్ అన్నారు. తనకు మంత్రి పదవిపై వ్యామోహం లేదని, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ద్వారా తనకు వచ్చే మంచి పేరును దెబ్బతీయడానికే ఈ కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. తాజాగా అడ్లూరి లక్ష్మణ్ ప్రతిస్పందనతో ఇద్దరు మంత్రుల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఈ పరిణామం పార్టీలో అంతర్గతంగా ఉన్న విభేదాలను మరోసారి బహిర్గతం చేసింది. ఈ వివాదంపై అధిష్ఠానం ఎలా స్పందిస్తుందోనని రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## నేను ఎవరి మీద ఫిర్యాదు చేయలేదు

**రాష్ట్ర మంత్రి సీతక్క**

**సమక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై క్లారిటీ ఇచ్చిన మంత్రి సీతక్క**

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసి మీడియాలో వచ్చిన వార్తలు చూపానని వెల్లడి**

**ఆలయ అభివృద్ధి అందరి బాధ్యత అన్న మంత్రి సీతక్క**



మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి వస్తున్న వార్తలపై రాష్ట్ర మంత్రి సీతక్క స్పందించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు తాను ఎవరిపైనా ఫిర్యాదు చేయలేదని ఆమె స్పష్టం చేశారు. సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయన్న మీడియా కథనాలపై మంత్రి వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మీడియాలో వచ్చిన వార్తలను పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా ఆ వివాదానికి స్వస్తి పలకాలని కోరానే తప్ప తాను ఎవరిపైనా ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. ఆదివాసీ వీరవనితలు సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి వివాదం లేదా అపార్థం ఉండకూడదనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా తన బాధ్యత మేరకు మీడియాలో వచ్చిన వార్తలను పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆమె తెలిపారు. మేడారం ఆలయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యమైనవని మంత్రి సీతక్క అన్నారు. పనులు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. అపార్థాలు తొలగిపోయి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగాలని ఆకాంక్షించారు. మేడారం ఆలయ అభివృద్ధి మన అందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విభాగాల సమన్వయంతో ఆలయ అభివృద్ధి పనులను సజావుగా కొనసాగిస్తున్నదని మంత్రి వెల్లడించారు.

## 'ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్'తో నకిలీ మద్యం గుర్తింపు

**యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**నకిలీ మద్యం గుర్తించేందుకు ప్రత్యేక యాప్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**సీసాపై బార్ కోడ్ స్కాన్ చేస్తే పూర్తి వివరాలు వెల్లడి**

**'ఎర్రర్ ఇన్‌వాలిడ్' అని వస్తే అనుమానించాల్సిందే**



ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో బయటపడిన నకిలీ మద్యం వ్యవహారంలో విస్తుపోయే వాస్తవాలు తెలుస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇదేమీ సాధారణ వ్యవహారం కాదని మద్యం కుంభకోణాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగం కావొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. విచారణ పూర్తయ్యే సమయానికి మరిన్ని సంచలనాలు వెలుగుచూడొచ్చని వ్యాఖ్యానించారు. వాస్తవాలు బయటకు తీసేందుకు నలుగురు ఐపీఎస్ అధికారులతో కూడిన సిట్ ద్వారా విచారణ చేయించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఎక్కడ మద్యం కొనుగోలు చేసినా అది నకిలీదో నాణ్యమైనదో గుర్తించేందుకు రూపొందించిన 'ఎక్సైజ్ సురక్ష' అనే యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. నకిలీ మద్యం ఘటనపై సిట్ ఏర్పాటు : రాష్ట్రంలో నకిలీ మద్యం ఘటనపై సీఎం చంద్రబాబు ఘాటుగా స్పందించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు ఏలూరు రేంజ్ ఐజీపీ అశోక్‌కుమార్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ, సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తి, పోలీసు సాంకేతిక విభాగం ఎస్పీ మలికా గార్గ్ సహా ఎక్సైజ్‌శాఖలో అనుభవం కలిగిన అధికారితో సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నంతోపాటు మరెక్కడ ఇలాంటి వ్యవహారం ఉన్నా వాటిపై సిట్ విచారిస్తుందని సీఎం తెలిపారు. ఆయా కుంభకోణాల్లో ఎవరున్నారు ఎవరు మద్దతిచ్చారు కుట్రదారులెవరనేది సిట్ తేలుస్తుందని వెల్లడించారు. మరెవరైనా ఇలాంటి నేరాలు చేయాలంటే వణికిపోయేలా చేస్తామని చంద్రబాబు హెచ్చరించారు.


**యాప్‌లో స్కాన్ చేస్తే చాలు :** 'ఎక్సైజ్ సురక్ష యాప్' ద్వారా మద్యం బాటిళ్లపై ఉండే హోలోగ్రామ్ స్కాన్ చేసే విధానంపై సీఎం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ యాప్ ఎలా పనిచేస్తుందో ఎక్సైజ్ శాఖ సిబ్బంది డెమో ఇచ్చారు. ఫిర్యాదులు ఉంటే 14405 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. దుకాణాల్లో మద్యం అమ్మేవారు, కొనేవారు కూడా ఆ మద్యం నకిలీదా అసలైనదా అనేది ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని వెల్లడించారు. ప్రతి మద్యం దుకాణంలో మద్యం సీసా అమ్మే ముందు తప్పనిసరిగా ఈ యాప్‌లో స్కాన్ చేస్తే విషయాలు తెలుస్తాయన్నారు. దీని వల్ల బెల్ట్ దుకాణాల్లో అమ్మడానికి అవకాశం ఉండదని ఎక్కడైతే ఆ సీసా అమ్మాలో అక్కడ జియో ట్యాగింగ్ అవుతుందని చెప్పారు. అక్కడ కాకుండా మరో చోట అమ్మితే అది నేరమని ప్రతి మద్యం సీసాకు ట్రేస్‌బిలిటీ, సర్టిఫికేషన్ ఉంటాయని చెప్పారు.

**ఎక్సైజ్ ఉద్యోగులకు సీఎం హెచ్చరిక :** ఎక్సైజ్ ఉద్యోగులు జాగ్రత్తగా పనిచేయకపోతే ఇబ్బందుల్లో పడతారని ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు. తప్పు చేయడానికి వీలులేని వ్యవస్థ తెస్తున్నట్లు వెల్లడించారు. లాలూచీ పడితే ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యాన్ని అధికారిక ముద్రవేసి ఏరుల్లా పారించారని సీఎం దుయ్యబట్టారు. వారు సృష్టించిన అక్రమ నేర సామ్రాజ్యాన్ని కూటమి ప్రభుత్వం అన్ని కోణాల్లోనూ ప్రక్షాళన చేస్తోందని తేల్చి చెప్పారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 14 - 10 - 2025

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..




రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా దైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

### నోటి ఆరోగ్యానికి వరం

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

### జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

### శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

### బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### మానసిక ప్రశాంతతకు సహాయం



ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

### జాగ్రత్తలుజి

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

### కావలసిన పదార్థాలు:

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

### తయారీ విధానం:

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

### వడియాలకు ప్రిపరేషన్:

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

### రుచి కోసం మరికొన్ని చిట్కాలు:

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!




మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళ్లు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

# ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్ట్లు కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

## భారీగా పెరిగిన భారత్ ఫారెక్స్
# నిలువలు వెల్లడించిన ఆర్‌బీఐ డేటా



భారతదేశ ఫారెక్స్ నిలువలు భారీగా పెరిగాయి. ఫారెక్స్ నిల్వలు 15.267 బిలియన్ల పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ డేటా పేర్కొంది. దాంతో దేశం మొత్తం విదేశీ మారక ద్రవ్య నిలువలు 653.966 బిలియన్లకు చేరాయి. గత మూడేళ్లలో ఒక వారంలో అత్యధికంగా పెరగడం ఇదే తొలిసారి. దాదాపు నాలుగు నెలలుగా విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. ఇటీవల 11 నెలల కనిష్ఠానికి చేరుకున్నది. ఆ తర్వాత హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబర్ మొదటల్లో భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి 704.89 బిలియన్ డాలర్లకు చేరాయి. అప్పటి నుంచి ఫారెక్స్ నిలువలు వరుసగా తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం గరిష్ఠ స్థాయితో పోలిస్తే 7శాతం తక్కువగా ఉన్నాయి. రూపాయి పతనం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ జోక్యం వల్లే విదేశీ మారక ద్రవ్యం నిలువలు తగ్గడానికి కారణమని భావిస్తున్నారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పుడు ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో అతిపెద్ద భాగమైన.. భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు (%ఖీజూ%) 557.282 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ డేటా పేర్కొంది. ఈ డేటా ప్రకారం.. ప్రస్తుతం బంగారు నిల్వలు 74.325 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నిలువలు దాదాపు 10 నుంచి 11 నెలల అంచనా వేసిన దిగుమతులకు సరిపోతాయని అంచనా. 2023లో భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వలకు దాదాపు 58 బిలియన్ల పెంచగా.. 2022లో 71 బిలియన్ల తగ్గాయి. 2024లో 20 బిలియన్లకుపైగా పెరిగాయి.

# ఇండస్‌ఇండ్ పరిస్థితి మెరుగ్గానే

**డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**స్పష్టంచేసిన రిజర్వుబ్యాంక్**




ప్రైవేట్ రంగ బ్యాం కుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో వచ్చిన రూ.2,100 కోట్ల తేడాపై రిజర్వు బ్యాంక్ దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉన్నదని మార్కెట్లో గుప్పుమన్న వార్తలపై సెంట్రల్ బ్యాంక్ స్పందించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితికి వచ్చిన ఢోకా ఏమీ లేదని, డిపాజిటర్లు, ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చింది. ప్రస్తుతం బ్యాంక్‌లో నెలకొన్న పరిస్థితులను సమీక్షించడానికి, అకౌంటింగ్ తప్పిదాలపై వాస్తవ పరిస్థితులను త్వరగా అంచనావేయడానికి ఇప్పటికే బ్యాంక్ ప్రత్యేకంగా ఆడిట్ బృందాన్ని నియమించినట్లు ఆర్బీఐ పేర్కొంది. ఈ ప్రత్యేక ఆడిట్ బృందం ఈ నెల చివర్లో లేదా వచ్చే నెల తొలివారంలో తన నివేదికను సమర్పించనున్నదని పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగా బ్యాంక్‌పై చర్యలు తీసుకుంటామని పేర్కొం ది. ప్రస్తుతం ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బ్యాంక్ ఆర్థిక మూలాలు ధృడంగా ఉన్నాయని, క్యాపిటల్ అడక్వసీ రేషియో 16.46 శాతంగాను, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 70.20 శాతంగా ఉన్నదని పేర్కొంది.

**రంగంలోకి ఐసీఏఐ**

ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఖాతాల్లో నెలకొన్న అవకతవకలపై నిగ్గు తేల్చడానికి చార్టర్డ్ అకౌంటెంట్ సంఘం ఐసీఏఐ రంగంలోకి దిగింది. రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసంపై ఐసీఏఐ ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక రిపోర్టింగ్ బోర్డ్ ఇచ్చిన సమీక్షపై ఐసీఏఐ ప్రత్యేకంగా సమీక్షించి త్వరలో రిజర్వుబ్యాంక్‌కు తన నివేదికను సమర్పించనున్నది. బ్యాంక్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్, ఆడిటింగ్, కంపెనీల చట్టం-2013 ప్రకారం షెడ్యూల్ 2, 3 పై కూడా ప్రత్యేకంగా చర్చించనున్నది. మరోవైపు, గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న దానిపై కూడా ఐసీఏఐ దృష్టి సారించనున్నది. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది.

## అమెరికా సుంకాల ముప్పు ఉన్నా.. బలపడిన రూపాయి

**అమెరికా సుంకాల హెచ్చరికల మధ్య బలపడి ప్రారంభమైన రూపాయి**

**డాలర్‌తో పోలిస్తే 13 పైసలు లాభపడి 87.53 వద్ద ట్రేడింగ్**

**రష్యా-అమెరికా చర్చలపై ఆశలతో మార్కెట్లో సానుకూల దృక్పథం**

**ఆగస్టు 27 నుంచి భారత్‌పై అదనపు సుంకాలు అమల్లోకి వచ్చే అవకాశం**



అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాల నేపథ్యంలో, అమెరికా సుంకాల విధింపుపై ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడి ప్రారంభమైంది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు, రూపాయి 13 పైసలు లాభపడి 87.53 వద్ద ట్రేడ్ అయింది. శుక్రవారం ముగింపు ధర 87.66గా ఉన్న సంగతి తెలిసిందే. ఈ వారం జరగనున్న అమెరికా-రష్యా చర్చల పట్ల మార్కెట్లో ఆశావాహ దృక్పథం నెలకొంది. ఆగస్టు 15న జరగనున్న ఈ చర్చల ఫలితంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుంటుందన్న అంచనాలు బలపడ్డాయి. ఈ ఆశావాదమే రూపాయి బలపడటానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనికి తోడు, అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు ధరలు తగ్గడం కూడా రూపాయికి కలిసొచ్చింది. సోమవారం ఉదయం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 66.25 డాలర్లకు పడిపోయింది. అయితే, మరోవైపు అమెరికా నుంచి సుంకాల ముప్పు పొంచి ఉంది. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రతిపాదించింది. ఈ కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఈ సుంకాలు అమలైతే, దేశీయంగా టెక్స్‌టైల్స్, లెదర్, సీఫుడ్ వంటి రంగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఇది ఎగుమతి రాబడులను తగ్గించి రూపాయిపై ఒత్తిడి పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు గాను చైనా, టర్కీ వంటి దేశాలతో పోలిస్తే భారత్‌పైనే కఠినమైన సుంకాలను ప్రతిపాదించడాన్ని భారత ప్రభుత్వం "అన్యాయం, అహేతుకం" అని తీవ్రంగా విమర్శించింది. ఈ వారంలో దేశీయ, అంతర్జాతీయ ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనున్నాయి. ఈ నెల 12న దేశీయ సీపీఐ, 14న డబ్ల్యూపీఐ గణాంకాలు విడుదల కానున్నాయి. దీంతో మదుపరులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విదేశీ సంస్థాగత మదుపరులు (%ఖీ××ం%) అమ్మకాలు కొనసాగిస్తుండగా, దేశీయ సంస్థాగత మదుపరులు (%ణ××ం%) కొనుగోళ్లతో మార్కెట్‌కు మద్దతునిస్తున్నారు.

# ఎంఎస్ఎంఈలపై ప్రభుత్వం శీతకన్ను

**కాగితాలకే పరిమితమైన నూతన పాలసీ**

**ఇతర రాష్ట్రాలతో మార్కెటింగ్ సమస్యలు**



ఉపాధి రంగానికి ఆయువు పైట్టెన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) రంగం తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారిశ్రామిక అనుకూల విధానాలతో ఎంఎస్ఎంఈ రంగం ఎంతగానో వృద్ధి చెందింది. ఇంజినీరింగ్, కెమికల్స్, మెటల్, ఆహార ఉత్పత్తులు రాష్ట్ర అవసరాలను తీర్చడంతోపాటు ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి అయ్యేవి. అయితే గత కొంతకాలంగా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి తీవ్ర పోటీ ఏర్పడినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అక్కడి ప్రభుత్వాలు ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల తక్కువ ధరకే వారు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలను పూర్తిగా విస్మరించడం వల్ల ఆయా రాష్ట్రాల పోటీని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందని వారు పేర్కొంటున్నారు. ఈ రంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఎంఎస్ఎంఈ-2024 పాలసీ కాగితాలకే పరిమితం కావడంతోపాటు ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహకాలు అందకపోవడంతో చిన్న..చితక సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

**గిరాకీ అంతంతే..**

ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు గిరాకీ లేకుండా పోతున్నది. ఇతర రాష్ట్రాల నుంచి పోటీ తీవ్రతరం కావడంతో కొనేవాళ్లు కరువయ్యాయని పరిశ్రమ వర్గాలు వెల్లడిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా ఆహార పదార్థాలు, కెమికల్స్, మెటల్ ఉత్పత్తులు, ఎలక్ట్రికల్ యంత్రాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, రబ్బర్, ప్లాస్టిక్ ఉత్పత్తులు, అల్లిక-దుస్తుల ఉత్పత్తులు తయారవుతున్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి ఆహార పదార్థాల నుంచి పోటీ ఎదురవుతుండగా.. మహారాష్ట్ర, గుజరాత్ నుంచి ప్లాస్టిక్, కెమికల్స్, తమిళనాడు నుంచి యంత్రాలకు పోటీ ఎదురవుతున్నదని చెబుతున్నారు. ఉత్పత్తి వ్యయంకన్నా తక్కువ ధరకు ఆయా రాష్ట్రాలు మార్కెటింగ్ చేస్తున్నాయని, దీనివల్ల ఉత్పత్తులు అమ్ముకోలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వారు వాపోతున్నారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ కూడా రంగంలోకి దిగిందని, ఆయా రాష్ట్ర ఉత్పత్తులను తెలంగాణలో ప్రమోట్ చేయడానికి ఆ రాష్ట్రం పెద్ద ఎత్తున తాయిలాలు ప్రకటిస్తున్నది. ఇప్పటికే మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు ఫార్మా, ఆహార ఉత్పత్తుల పరిశ్రమలను ఆకర్షించేందుకు తరచూ రాష్ట్రంలోని పరిశ్రమ వర్గాలతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ఓ వైపు రాష్ట్రంలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం, మరోపక్క ఇతర రాష్ట్రాలు పిలుస్తుండడంతో ఎంఎస్ఎంఈలు పక్క రాష్ట్రాలకు వెళ్లే అనివార్య పరిస్థితులు ఏర్పడుతున్నట్లు చెబుతున్నారు.

**బీఆర్ఎస్ హయాంలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి..**

**2,500 ఎకరాల్లో 28 పారిశ్రామికవాడల ఏర్పాటుతోపాటు 12 పారిశ్రామికవాడల అప్‌గ్రేడేషన్, మరో 6 కొత్త పార్కుల ప్రతిపాదన**

**దేశంలో ఎక్కడా లేనివిధంగా సుమారు 500 ఎకరాల్లో గ్రీన్ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు. ఇందులో దాదాపు రూ.1,500 కోట్ల పెట్టుబడులతో 450 పరిశ్రమలు ఏర్పాటుకాగా, వీటిద్వారా 35 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి.**

**2014 నుంచి సుమారు 20 వేల ఎంఎస్ఎంఈలు కొత్తగా నమోదు చేసుకున్నాయి. దీంతో మొత్తం సంఖ్య 26 లక్షలకు చేరుకున్నాయి.**

**ప్రస్తుతం రాష్ట్రంలో ఈ చిన్న-చితక సంస్థలు మొత్తంగా రూ.31 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి.**

**ఈ విభాగంలో ఉపాధి పొందుతున్నవారి సంఖ్య దాదాపు 40 లక్షలు**

**2014-2023 మధ్యకాలంలో ఎంఎస్ఎంఈల వార్షిక వృద్ధిరేటు 11 శాతం నుంచి 15 శాతానికి చేరుకున్నది.**

# రైలు ప్రయాణంలో మిడిల్ బెర్త్‌తో
# ఇబ్బందులు రైల్వేశాఖ నిబంధనలివే



భారతదేశంలో చౌకన ప్రయాణ రవాణా సాధనంగా రైలు ప్రయాణం ఉంటుంది. ముఖ్యంగా దూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే కచ్చితం రైలు ప్రయాణాన్నే ఎంచుకుంటారు. అయితే రైలు ప్రయాణం చేయాలంటే ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకోవాలి. లేదంటే జనరల్ బోగీల్లో వెళ్లాల్సి ఉంటుంది. ఇలా రైలు టిక్కెట్లు బుక్ చేసుకున్నప్పుడు మనకు మిడిల్ బెర్త్ వస్తే ఆ బాధ మామూలుగా ఉండదు. కూర్చోడానికి చాలా ఇబ్బంది పడాల్సి ఉంటుంది. భారతదేశంలో రైలులో ప్రయాణించడం ఒక సాధారణ, అనుకూలమైన రవాణా విధానం. భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు అనేక రకాల వసతిని అందిస్తాయి. వాటిలో మూడు-టైర్ బెర్త్‌లతో (ఎగువ, మధ్య, దిగువ) స్లీపర్ కోచ్‌లు ఉన్నాయి. అయితే రైలు ప్రయాణంలో ప్రయాణీకులు తప్పనిసరిగా పాటించాల్సిన కొన్ని నిర్దిష్ట నియమాలు ఉన్నాయి. ముఖ్యంగా మధ్య బెర్త్ విషయానికి వస్తే ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. మధ్య బెర్త్‌లోని ప్రయాణీకులు నిద్రించడానికి తమ బెర్త్‌ను కింద ఉంచుకోవడానికి భారతీయ రైల్వే శాఖ ఒక సమయ వ్యవధిని స్పష్టం చేసింది. మధ్య బెర్త్ వచ్చిన ప్రయాణికులు రాత్రి 10:00 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6:00 గంటల వరకు పడుకోవచ్చు. నిద్రవేళలు ముగిసిన తర్వాత ప్రయాణీకులు మధ్య బెర్త్‌ను నిటారుగా ఉండే స్థానానికి మడవాలి. ఇది దిగువ బెర్త్‌లో కూర్చోవడానికి స్థలాన్ని అందిస్తుంది, దిగువ, మధ్య బెర్త్‌లపై ఉన్న ప్రయాణీకులు సౌకర్యవంతంగా కూర్చోవడానికి వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా పగటిపూట మధ్య బెర్త్‌ను వదిలివేయకూడదని రైల్వే నిబంధనలు ఉన్నాయి. నిద్రపోని సమయాల్లో మధ్య, దిగువ బెర్త్ ప్రయాణీకులకు దిగువ బెర్త్ ఒక సాధారణ సీటింగ్ ప్రాంతంగా పంచుకోవాల్సి ఇది కోచ్‌లోని పరిమిత సీటింగ్ స్థలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చేస్తుంది. ఉదయం 6 గంటల తర్వాత మిడిల్ బెర్త్‌లో కూర్చున్న ప్రయాణీకుడు దానిని మడవడానికి నిరాకరిస్తే అది ఇతర ప్రయాణీకులకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. అలాంటి సందర్భాలలో, మిడిల్ బెర్త్ ప్రయాణీకుడిని దానిని మడవమని అభ్యర్థించే హక్కు ప్రయాణీకులకు ఉంటుంది. నిబంధనలను పాటించకపోతే రైలు సిబ్బందికి లేదా టికెట్ ఎగ్జామినర్ నివేదించవచ్చు.

**రైలు ప్రయాణంలో ఇతర నియమాలు**

రైళ్లలో ధూమపానం, మద్యం సేవించడం కచ్చితంగా నిషేధించబడింది. ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే జరిమానాలు లేదా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. ప్రయాణీకులు తమ లగేజీని నిర్ణీత ప్రదేశాలలో, దిగువ బెర్త్ కింద లేదా లగేజీ రాక్‌లపై ఉంచాలి. నడిచే ప్లేస్‌లో లగేజీ పెడితే మీపై చర్యలు తీసుకుంటార. రైలులో రాత్రి 10 గంటల తర్వాత డిమ్ లైట్లను మాత్రమే వేయాలి. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండటానికి ఫోన్ల సౌండ్‌ను కూడా తగ్గించాలి. ప్రతి ప్రయాణీకుడు వారికి కేటాయించిన బెర్త్ లేదా సీటు వద్దే కూర్చోవాలి. సీట్ల మార్పిడి పరస్పర అంగీకారంతో మాత్రమే చేయాలి. రైలులో పరిశుభ్రతను కాపాడుకోవడానికి ప్రయాణికులను డస్ట్‌బిన్‌లలో మాత్రమే వ్యర్థాలను వేయాల్సి ఉంటుంది. భారతీయ రైల్వేలు తన 'స్వచ్ఛ రైలు' ప్రచారంలో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు. అత్యవసరవైద్య పరిస్థితులు లేదా ప్రమాదాలు వంటి నిజమైన అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అత్యవసర గొలుసును లాగడం అనుమతి ఉంటుంది. అకారణంగా గొలుసు లాగితే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

## మూడేళ్లల్లో ఎఫ్‌డీలపై ముచ్చటైన
# రాబడి ది బెస్ట్ మూడు బ్యాంకులివే


ఫిక్స్‌డ్ డిపాజిట్ అనేది మీకు స్థిరమైన రాబడిని ఇచ్చే సురక్షితమైన పెట్టుబడి. ఎఫ్‌డీల్లో ఏడు రోజుల నుంచి 10 సంవత్సరాల వరకు స్వల్ప లేదా దీర్ఘకాలిక కాలానికి పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఎంత పెట్టుబడి పెడతారు? ఎంతకాలం పెట్టుబడి పెడతారు? అనే దానిపై మీరు సంపాదించే వడ్డీ ఆధారపడి ఉంటుంది. ఎఫ్‌డీలపై వడ్డీ రాబడిని ప్రతి నెలా, ప్రతి 3 నెలలకు, ప్రతి 6 నెలలకు, ప్రతి సంవత్సరం, లేదా పెట్టుబడి ముగిసినప్పుడు ఒకేసారి ఎంచుకునే సదుపాయం ఉంది. సాధారణ, సీనియర్ సిటిజన్లు రూ. 8 లక్షలను మూడు ప్రధాన బ్యాంకుల్లో పెట్టుబడి పెడితే రాబడి ఎంత వస్తుంది? అనే విషయాన్ని ఓ సారి తెలుసుకుందాం. ఎస్‌బీఐ సాధారణ పౌరులకు వడ్డీ రేటు 6.75 శాతం ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ప్రస్తుతం తన 3 సంవత్సరాల ఎఫ్‌డీపైపై సాధారణ పౌరులకు 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఎస్‌బీఐ సాధారణ పౌరులకు వడ్డీ రేటు 6.75 శాతం ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ప్రస్తుతం తన 3 సంవత్సరాల ఎఫ్‌డీపైపై సాధారణ పౌరులకు 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.

1 / 5

బ్యాంకు ఆఫ్ బరోడా సాధారణ పౌరులకు వడ్డీ రేటు 7.15 శాతం వడ్డీ ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ ఇస్తుంది.

బ్యాంకు ఆఫ్ బరోడా సాధారణ పౌరులకు వడ్డీ రేటు 7.15 శాతం వడ్డీ ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ ఇస్తుంది.

2 / 5





ఎస్‌బీఐ రూ. 8లక్షల పెట్టుబడిపై సాధారణ పౌరులకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,77,914గా ఉంది. అంటే రాబడి రూ. 1,77,914. సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,92,438గా ఉంటుంది. అంటే రాబడి రూ. 1,92,438గా ఉంటుంది.

ఎస్‌బీఐ రూ. 8లక్షల పెట్టుబడిపై సాధారణ పౌరులకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,77,914గా ఉంది. అంటే రాబడి రూ. 1,77,914. సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,92,438గా ఉంటుంది. అంటే రాబడి రూ. 1,92,438గా ఉంటుంది.

3 / 5

పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.8 లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,85,151 ఉంది. అంటే మూడేళ్లల్లో రాబడి రూ. 1,85,151. సీనియర్ సిటిజన్లకు అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,99,773గా ఉంటే రాబడి రూ. 1,99,773గా ఉంది.

పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.8 లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,85,151 ఉంది. అంటే మూడేళ్లల్లో రాబడి రూ. 1,85,151. సీనియర్ సిటిజన్లకు అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,99,773గా ఉంటే రాబడి రూ. 1,99,773గా ఉంది.

4 / 5

బ్యాంకు ఆఫ్ బరోడాలో రూ.8లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,89,517గా ఉంది. అంటే రాబడి రూ. 1,89,517గా ఉంది. అలాగే సీనియర్ సిటిజన్లకు మెచ్యూరిటీ మొత్తం రూ. 10,04,198గా ఉంది. అంటే అంచనా వేసిన రాబడి రూ. 2,04,198గా ఉంది.

బ్యాంకు ఆఫ్ బరోడాలో రూ.8లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,89,517గా ఉంది. అంటే రాబడి రూ. 1,89,517గా ఉంది. అలాగే సీనియర్ సిటిజన్లకు మెచ్యూరిటీ మొత్తం రూ. 10,04,198గా ఉంది. అంటే అంచనా వేసిన రాబడి రూ. 2,04,198గా ఉంది.



